TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

విలేకరులు కావలెను
నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,
నియోజకవర్గలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన
వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.
9490617567 9490617666

మల్కాజిగిరి | సంపుటి : 01 | సంచిక : 74 | చీఫ్ ఎడిటర్ : చిన్నబాబు | ఆదివారం, ఆగష్టు 17 2025 | పేజీలు : 8 | వెల : రూ. 4 /-

MALKAJGIRI | VOLUME : 01 | ISSUE NO : 74 | CHIEF EDITOR : CHINNABABU | Sunday,August,17,2025 | PAGES : 8 | RS : 4 /-

## బీజేపీ ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక నేడే!




**న్యూఢిల్లీ,ఆగస్టు 16 :** ఉప రాష్ట్రపతి పదవికి జరుగుతున్న ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఎంపిక ఆదివారం జరిగే అవకాశం ఉంది. నేడు జరిగే ఆ పార్టీ పార్లమెంటరీ బోర్డు సమావేశంలో అభ్యర్థిని ఎంపిక చేసి, అభ్యర్థి పేరును సోమవారం ప్రకటించే అవకాశం కనిపిస్తున్నది. ఈ రేసులో కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్, గుజరాత్ గవర్నర్ దేవవ్రత్ ఆచార్య ముందు వరుసలో ఉన్నట్లు సమాచారం.

## అలాస్కా వేదికగా అగ్రదేశాల భేటీ

### సరదాగా మాట్లాడుకున్న ట్రంప్,పుతిన్

### సైనిక దర్పంతో ప్రదర్శించిన ట్రంప్




**వాషింగ్టన్, ఆగస్టు 16 :** ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడమే లక్ష్యంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అయ్యారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. అలాస్కా వేదికగా జరిగిన ఈ అరుదైన సమావేశం మిగతా2లో...



## క్రమశిక్షణా కమిటీకి రాజగోపాల్ వ్యవహారం: పిసిసి

**హైదరాబాద్ ,ఆగస్టు16:** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యవహారం క్రమశిక్షణా కమిటీ చూసుకుంటుందని, ఆయన ఏ ఉద్దేశంతో అన్నారో తెలుసుకుంటామని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. తనకు మంత్రి పదవి రాకుండా అడ్డుకుంటున్నారని మునుగోడు మిగతా2లో...

## నేటి నుంచి బీహార్‌లో ఓట్ అధికార్ యాత్ర

### లాపతా ఓట్ అంటూ రాహుల్ పోస్ట్

### నిమిషం నిడివితో ఎక్స్‌లో వీడియో

### సెప్టెంబర్ 1 వరకు బీహార్ అంతటా రాహుల్ పర్యటన



**న్యూఢిల్లీ/పాట్నా, ఆగస్టు 16 :** ఓట్ చోరీకి పాల్పడుతోందంటూ ఎన్నికల కమిషన్‌పై వరుస విమర్శలు గుప్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ మరోసారి ఓట్ల చౌర్యంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. హాస్యం, వ్యంగ్యం మేళవించిన స్పూఫ్ వీడియోను శనివారంనాడు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఎన్నికల సంఘం బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు వ్యతిరేకంగా, ప్రజల ఓటు- హక్కుపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా మిగతా2లో...

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

సమీక్షా సమావేశంలో మంత్రులు పొన్నం, తుమ్మల


2లో



## నక్సలైట్లు దేశభక్తులెలా అవుతారు: బండి

**హైదరాబాద్ ,ఆగస్టు16:** నక్సలైట్లే దేశ భక్తులని కొంత మంది అర్బన్ నక్సలైట్లు- చూపే ప్రయత్నం చేస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. నక్సలైట్లు ఏ దేశానికి భక్తులు?.. నక్సలిజాన్ని అంత మొందించడమే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ లక్ష్యం.. నక్సలిజం ఇప్పటి వరకి సాధించినది శూన్యం.. ఛత్తీస్‌గఢ్ లో పేదరిక నిర్మూలన జరిగిందా.. జాతీయ పతాకాన్ని ఎగుర వేసే పరిస్థితి లేదు.. నక్సలైట్లు- తుపాకీ గొట్టం మిగతా2లో...

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తం కండి

- వాగులు వంకలు పొంగే ప్రమాదం ఉంది
- కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళ్లి సమాచారం సేకరించాలి
- సహాయ బృందాలతో సమన్వయం చేసుకోవాలి



**హైదరాబాద్ ,ఆగస్టు16:** భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికా రులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం.. జగిత్యాల మినహా 15 జిల్లాల్లో అధిక వర్షపాతం, మిగతా జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందని సీఎం తెలిపారు. నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, జయశంకర్ భూపాల పల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు మిగతా2లో...

## నేడు భారత్‌కు రానున్న శుభాన్షు శుక్లా

### - రేపు ప్రధాని మోడీతో భేటీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 16 :** భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా స్వదేశానికి బయల్దేరారు. నేడు భారత్‌లో ల్యాండ్ కానున్నారు. సోమవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని శుభాన్షు కలిసే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించా యి. కాగా, ఆక్సియం-4 మిషన్ ద్వారా శుభాన్షు ఇటీవలే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లి వచ్చిన విషయం తెలిసిందే. ఐఎస్ఎస్ యాత్ర తర్వాత ఆయన తొలిసారి భారత్‌కు వస్తున్నారు. విమానంలో చిరునవ్వులు చిందిస్తూ దిగిన ఫొటోను శుభాన్షు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. స్నేహితులు, కుటుంబ సభ్యులను కలిసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు- తన పోస్టులో రాసుకొచ్చారు. ఆగస్టు 23న జరిగే జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకల్లో పాల్గొననున్నట్లు- పేర్కొన్నాయి. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా శుక్లా బృందం ఈ ఏడాది జూన్‌లో ఐఎస్ఎస్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ మిషన్‌కు శుక్లా చీఫ్ పైలట్‌గా వ్యవహరి ంచారు. ఐఎస్ఎస్‌లో 18 రోజుల పాటూ గడిపిన ఆయన 60కిపైగా మిగతా2లో...



2లో

## రాహుల్ విమర్శలకు స్పందించనున్న ఇసి

### వర్ష నష్టాలు జరక్కుండా

## చూడండి


2లో

## పోలవరంను కూలవరం అనగలరా?

- అక్కడో నీతి..ఇక్కడో నీతా
- కాళేశ్వరంను ఎందుకు రిపేర్ చేయరు
- బిజెపి, కాంగ్రెస్‌ల తీరుపై మండిపడ్డ కెటిఆర్



**హైదరాబాద్ ,ఆగస్టు16:** కాళేశ్వ రం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరం ప్రాజెక్టుకు మరో నీతా? అని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పలు ప్రశ్నలు సంధించా రు. ఎన్నికల వేళ అనుమానాస్పదంగా కుంగిన మేడిగడ్డ పిల్లర్లపై విమర్శలు చేస్తున్నారు. 24 గంటల్లో భాజపా నేతలు ఎన్డీఎస్ఏను దించి భారత రాష్ట్ర సమితిపై బురదజల్లారు. కొట్టుకుపో యిన పోలవరం కాఫర్ డ్యామ్‌పై భాజపా నేతలు మౌనంగా ఉన్నారు. పోలవరం కాఫర్ డ్యామ్ రెండోసారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్ఏకు కనిపించట్లేదా అని ప్రశ్నించారు. మేడిగడ్డలో 2 పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అని విమర్శిస్తున్నారు. కాంగ్రెస్, భాజపా నేతలకు పోలవరాన్ని కూలవరం అనే ధైర్యం ఉందా అని కేటీఆర్ ప్రశ్నంచారు.జాతీయ హోదా ఇచ్చి మరీ.. సాక్షాత్తూ ఎన్డీఏ ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం కాఫర్ డ్యామ్, రెండో సారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్ఏకు కనిపించడం లేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాళేశ్వరంలోని మేడిగడ్డలో రెండు పిల్లర్లకు మిగతా2లో...

# అలాస్కా వేదికగా అగ్రదేశాల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఇద్దరు నేతల వాగ్దాటి దృష్ట్యా ఈ భేటీ వాడీవేడిగా సాగుతుందని అంతా భావించారు. కానీ, అందుకు భిన్నంగా ట్రంప్-పుతిన్ చాలా ఆత్మీయంగా కన్పించారు. అమెరికా అధ్యక్షుడి 'పవర్ ప్లే' చూసి పుతిన్ ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యారు. అలాస్కాలోని జాయింట్ బేస్ ఎల్మెండార్ఫ్-రిచర్డ్సన్ సైనిక స్థావరానికి తొలుత ట్రంప్ చేరుకున్నారు. కాసేపటి తర్వాత పుతిన్ అక్కడకు విచ్చేశారు. రష్యా అధ్యక్షుడికి ట్రంప్ ఆత్మీయంగా స్వాగతం పలికారు. షేక్‌హ్యాండ్ ఇచ్చి చిరునవ్వుతో పలకరించారు. ఈ సందర్భంగా ట్రంప్ తమ సైనిక సామర్థ్యాన్ని ప్రదర్శించడం చర్చ నీయాంశంగా మారింది. వీరిద్దరూ అక్కడ ఏర్పాటు- చేసిన పోడియం వద్దకు వెళ్తుండగా..వారి పైనుంచి బీ-2 బాంబర్లు, పలు రకాల ఫైటర్ జెట్లు- ప్రయాణి ంచాయి. వాటిని చూసి పుతిన్ ఆశ్చర్యపోయారు. ఇక, వీరు ప్రయాణిస్తున్న కాన్వాయ్ వెళ్లే మార్గంలోనూ యుద్ధ విమానాలు వరుసగా పార్క్ చేసి ఉన్నాయి. ఇటీ-వల ఇరాన్‌పై ఇజ్రాయెల్ యుద్ధం టెహ్రాన్ అణు స్థావరాలను ధ్వంసం చేసేందుకు అమెరికా ఈ బీ-2 బాంబర్లను వాడిన సంగతి తెలిసిందే. తమ సైనిక సామర్థ్యాలను పరోక్షంగా పుతిన్‌కు చెప్పేందుకే ట్రంప్ ఈ మిలిటరీ విన్యాసాలు చేయించి ఉంటారని తెలుస్తోంది. రష్యా కూడా అణ్వాయుధ సామర్థం కలిగిన దేశమే..! వీరి భేటీ-సందర్భంగా మరో ఆసక్తికర ఘటన చోటు-చేసుకుంది. సాధారణంగా పుతిన్ ఎక్కడకు వెళ్లినా తన సొంత వాహనాలను తీసుకెళ్తుంటారు. అలాస్కాకు కూడా మాస్కో నంబర్‌ప్లేట్ ఉన్న వాహనశ్రేణి చేరుకుంది. అయితే, అందులో కాకుండా.. ట్రంప్‌తో కలిసి అమెరికా అధ్యక్షుడి 'బీస్ట్' వాహనంలో పుతిన్ ప్రయాణించడం ఆశ్చర్యపర్చింది.

# నేటి నుంచి బీహార్‌లో ఓట్ అధికార్ యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ఆదివారం 'ఓటు- అధికార్ యాత్ర'ను చేపట్టనున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేత అఖిలేష్ ప్రసాద్ సింగ్ తెలిపారు. ఆయన శనివారం పాట్నాలో జరిగిన మీడయా సమావేశంలో మాట్లాడుతూ.. బీహార్‌లో ఓటు- అధికార్ యాత్రను ససారం నుంచి రాహుల్ గాంధీ ప్రారంభించనున్నారు. ఈ యాత్ర బహుశా సెప్టెంబర్ 1న ముగియనుంది. ఈ యాత్ర ముగిసేవరకు రాహుల్ రాష్ట్రంలోనే ఉండనున్నారు. ఈ యాత్ర కోసం ముందుగానే అనుమతులు తీసుకున్నాము. ఈ యాత్ర రాష్ట్రంలోని 25 జిల్లాలను కవర్ చేస్తుంది. ఆగస్టు 20, 25, 31 తేదీల్లో యాత్రకు విరామం. సెప్టెంబర్ 1 పాట్నాలో జరిగే ర్యాలీతో ఈ యాత్ర ముగుస్తుంది. ఈ యాత్రలో బీహార్ అసెంబ్లీ ప్రతిపక్షనేత తేజస్వియాదవ్ పాల్గొంటారు. ఆర్‌జెడితోపాటు- ఇండియా బ్లాక్‌లోని ఇతర పార్టీలైన వామపక్ష పార్టీల నేతలు కూడా పాల్గొనున్నారని ఆయన అన్నారు.బిహార్ ఓటర్ల జాబితాలో లోపాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. దీనికి వ్యతిరేకంగా 'లాపతా ఓటు-' అనే -టైటిల్‌తో వీడియోను ఎక్స్‌లో శనివారం విడుదల చేశారు. నిమిషం నిడివి ఉన్న ఆ వీడియోలో.. పోలీసు స్టేషన్‌లో ఓ వ్యక్తి తన ఓటు- చోరీ చేశారని, ఇంకా లక్షల ఓట్లు- చోరీ అయ్యాయని అధికారులకు ఫిర్యాదు చేస్తారు. పోలీసు సిబ్బంది చెక్ చేసి అందులో తమ ఓట్లు- కూడా గల్లంతుకావడంతో నిర్ఘాంతపోతారు. అలా ఆ వీడియా ముగుస్తుంది. దీనిని రాహుల్ తన అధికారిక ఎక్స్‌లో పోస్టు చేస్తూ.. ఓటర్లందరూ చైతన్యంతో ఓ ఉద్యమంలా ముందుకు సాగాలి. మీ ఓటు- చోరీ అయితే మీ ప్రాథమిక హక్కు చోరీ అయినట్లే అని పేర్కొన్నారు.వ్యతిరేకంగా మనమందరం ఉద్యమంగా పోరాడి మన హక్కులను కాపాడుకుందామ న్నారు. ఓట్ల చోరీ అనేది 'డూ ఆర్ డై' సమస్యగా కాంగ్రెస్ పేర్కొంది. ఓట్లు- గల్లంతైన వారి కోసం ఓ వెబ్ పోర్టల్‌ను కూడా ప్రారంభించింది. అందులో పోల్ ప్యానెల్ నుంచి ఓట్ల గల్లంతుకు వ్యతిరేకంగా నమోదు చేసుకోవడానికి, అధికారుల నుంచి జవాబుదారీతనం కోరడానికి, డిజిటల్ ఓటరు జాబితాల డిమాండ్‌కు మద్దతు తెలియజేయడానికి ఆ వెబ్ పోర్టల్‌ను ప్రారంభించింది.

# నేడు భారత్‌కు రానున్న శుభాన్షు శుక్లా

(మొదటి పేజీ తరువాయి)

శాస్త్రీయ పరిశోధనల్లో పాల్గొన్నారు. శుభాన్షు బృందం జులై 15న క్షేమంగా భూమికి తిరిగి వచ్చింది. ఇక అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారత వ్యోమగామిగా శుభాన్షు శుక్లా రికార్డు క్రియేట్ చేశారు. 1984లో సోవియట్ యూనియన్‌కు చెందిన ఇంటర్‌కాస్మోస్ మిషన్ కింద సూయజ్ టీ--11 వ్యోమనౌకలో భారత వ్యోమగామి రాకేశ్‌శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లి ఎనిమిది రోజులపాటు- ఉండి తిరిగి వచ్చారు. తాజా ప్రయోగంతో 41 ఏండ్ల తర్వాత రోదసిలోకి వెళ్లి వచ్చిన రెండో భారతీయుడిగా శుభాన్షు రికార్డు సృష్టించారు. ఐఎస్ఎస్‌లోకి వెళ్లి వచ్చిన తొలి భారతీయుడు కూడా ఇతనే కావడం విశేషం.

# క్రమశిక్షణా కమిటీకి రాజగోపాల్ వ్యవహారం: పిసిసి

(మొదటి పేజీ తరువాయి)

నియోజక వర్గం అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా వివక్ష చూపిస్తున్నారని రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజగోపాల్ రెడ్డి వ్యవహారం పరిశీలించాలని క్రమశిక్షణ కమిటీని ఆదేశించామని, రాజగోపాల్ రెడ్డి వ్యవహారాన్ని క్రమశిక్షణ కమిటీ చూసుకుంటుందని తెలియజేశారు. బిసి రిజర్వేషన్ల విషయంలో త్వరలో స్పష్టత వస్తుందని, మార్వాడీలు మనలో ఒకరని, వారిని వెళ్లగొట్టే హక్కు ఎవరికీ లేదని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే తెలంగాణ ప్రాజెక్టుల గురించి టిడిపి ఆలోచించడం లేదని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తెలిపారు. కూటమి ప్రభుత్వం నుంచి టిడిపి బయటికి రావాల ని అన్నారు. అద్దంకి మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతో ందని మండిపడ్డారు. తమ వాట కోసం.. తాము కొట్లాడితే మీకు వ్యతిరేకం ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఆంధ్రా నీటి పంపకాల్లో బిజెపి నష్టం కలిగిస్తోందని అద్దంకి దయాకర్ విమర్శించారు.

# నక్సలైట్లు దేశభక్తులెలా అవుతారు: బండి

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా సాధించినది ఏమిటి? అని ప్రశించారు. భద్రతా, అభివృద్ధి, ప్రజల భాగస్వామ్యంతో నరేంద్ర మోడీ ప్రభుత్వం ముందుకు వెళ్తుంది అని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. అయితే, భారతదేశంలో నక్సలిజం నిర్మూలించడంలో కేంద్ర ప్రభుత్వం సక్సెస్ అయ్యింది అని కేంద్ర హోంమంత్రి బండి సంజయ్ చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి, కేసీఆర్ నక్సల్స్ తో చర్చలు జరుపాలని కోరారు.. అపరేషన్ కాగార్ ఆపాలని కోరారు.. రేవంత్ రెడ్డికి నక్సలిజంపై ద్వంద విధానం ఉంది.. రాష్ట్రంలో నక్సలైట్స్ పై నిషేధం విధించారు.. కేంద్రం మాత్రం చర్చలు జరపాలని అంటారు అని ఎద్దేవా చేశారు.

# పాక్ వరద మృతులు 321కి చేరిక

**లాహోర్,ఆగస్టు 16 :** పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌ల్లోని పలు ప్రాంతాల్లో వరదలకు మృతి చెందిన వారి సంఖ్య 321కు చేరుకుంది. ఈ విషయాన్నిఅక్కడి అధికారులు వెల్లడించారు. గల్లంతయిన వారి కోసం గాలిస్తున్నారు. గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి.

# రాహుల్ విమర్శలకు స్పందించనున్న ఇసి

**• మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించే ఛాన్స్**




**న్యూఢిల్లీ,ఆగస్టు 16 :** రాహుల్ విమర్శలకు చెక్ పెట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధం అవుతోంది. కర్ణాటక, బిహార్ సహా దేశంలో అనేక చోట్ల ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయ ంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా విపక్ష నేతలు ఎన్నికల సంఘాన్ని లక్ష్యంగా చేసుకున్న విషయం తెలిసిందే. ఈ విమర్శలకు చెక్ పెట్టేందుకు ఈసీ సిద్ధమైనట్లు- తెలుస్తోంది. ఓట్ల చోరీ ఆరోపణల వేళ.. ఆదివారం సమావేశం నిర్వహించనున్నట్లు- సమాచారం. బిహార్‌లో రాహుల్ గాంధీ 'ఓటు- అధికా ర యాత్ర'ను ప్రారంభించనున్న రోజే ఈ సమావేశం ఏర్పాటుకు ముందుకు రావడం గమనార్హం. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే సమయంలో తప్ప.. ఇతర అంశాలపై ఎన్నికల సంఘం అధికారి కంగా విలేకరుల సమావేశం నిర్వహించడం చాలా అరుదు. ఆదివారం నిర్వహించనున్న మీడియా సమావేశం వెనుక అసలు కారణాన్ని వెల్లడించన ప్పటికీ.. కొంతకాలంగా ఈసీపై వెల్లువెత్తుతున్న ఆరోపణలకు సంబంధించినదని అధికారులు తెలిపారు. ప్రతిపక్షాలు 'ఓటు- చోరీ' అనే పదాన్ని పదే పదే వినియోగిం చడాన్ని ఈసీ ఇప్పటికే తప్పుపట్టింది. తప్పుడు కథనాలకు కారణమయ్యే ప్రచారాన్ని చేసే బదులు ఆధారాలు చూపించాలని పేర్కొంది.బిహార్‌లో ఓట్ల ప్రత్యేక సమగ్ర సవరణ, ఓట్ల చోరీపై ప్రతిపక్షాలు కొంతకాలంగా పెద్దఎత్తున ఆందోళన వ్యక్తం చేస్తున్నా యి. కర్ణాటక, మహారాష్ట్ర, హరియాణాల్లో ఓట్లు- చోరీకి గురయ్యాయని రాహుల్ గాంధీ ఇటీవల ఆరోపించారు. కర్ణాటకలోని ఒక్క మహాదేవపురలోనే లక్ష ఓట్ల చోరీ జరిగిందన్నారు. ఈ ఆరోపణలకు లిఖితపూర్వంగా డిక్లరేషన్ ఇవ్వాలని ఎన్నికల సంఘం కోరింది. లేనిపక్షంలో దేశానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఈ పరిణామాల నడుమే కీలక సమావేశానికి సిద్ధమైనట్లు- తెలుస్తోంది.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తం కండి

(మొదటి పేజీ తరువాయి)

నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనే వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం ఉన్నతాధికారులతో మాట్లాడారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించా మని, వారు కలెక్టర్లతో సమన్వయం చేసుకు ంటూ సహాయక చర్యలు చేపడతారని సీఎం తెలిపారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు- ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని సీఎం ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని సీఎం ఆదేశించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని.... పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు- చేసి పర్యవేక్షణ చేయాలన్నారు. నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటు-వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వైద్యారోగ్య శాఖ తగినంత మందులు అందుబాటు-లో ఉంచుకోవాలని... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ప్రాణనష్టం, ఆస్తినష్టం,పశునష్టం చోటుచేసు కోకుండా జాగ్రత్తలు వహించాలని సీఎం తెలిపారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పురపాలక, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో సాగాలని సీఎం సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# పోలవరంను కూలవరం అనగలరా?

(మొదటి పేజీ తరువాయి)

పగుళ్లు వస్తే కూలేశ్వరం అని కారుకూతలు కూసిన కాంగ్రెస్, బీజేపీ నేతలకు 'పోలవరంను.. కూలవరం' అనే దమ్ము ధైర్యం ఉందా..? అని అడిగారు. తెలంగాణకు వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరం ప్రాజెక్టుకు మరో నీతా..? అని ప్రశ్నించారు. ఏకంగా 10 అడుగుల వెడల్పు.. 7 నుంచి 8 అడుగుల లోతుకు కుంగిన పోలవరం కాఫర్ డ్యామ్‌ను గుట్టుచప్పుడు కాకుండా ఏపీలో యుద్ధ ప్రాతిపదికన రిపేర్ చేస్తుంటే.. తెలంగాణలో మాత్రం 20 నెలలు కావస్తున్నా మేడిగడ్డ బ్యారేజీ వద్ద తట్టెడు సిమెంట్‌కు దిక్కులేకపోవడానికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి మూర్ఖత్వమే అని కేటీఆర్ మండిపడ్డారు. 2020లో పోలవరం డయా ఫ్రం వాల్ రెండేండ్లకే కొట్టుకుపోయినా ఇప్పటికీ ఉలుకు లేదు, పలుకూ లేదు. మరోసారి ఏపీలో పోలవరం కాఫర్ డ్యామ్ గోదావరిపాలైనా, ఇటు- తెలంగాణలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలి 8 మంది మరణించినా ఇప్పటికీ ఎన్డీఎస్ఏ అడ్రస్ లేదు. పంజాబ్‌నే తలదన్నే స్థాయిలో తెలంగాణలో వ్యవసాయ విప్లవాన్ని సృష్టించి, దేశానికే అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ రైతును తీర్చిదిద్దిన కేసీఆర్‌పై కక్షతో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సాగిస్తున్న మూకుమ్మడి కుట్రలను కాల రాస్తాం.. తెలంగాణకు జీవనాడి అయిన కాళేశ్వరం ప్రాజెక్టును కంటికి రెప్పలా కాపాడుకుంటాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. జై తెలంగాణ.. జై కాళేశ్వరం.. అని కేటీఆర్ నినదించారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

**• సమీక్షా సమావేశంలో మంత్రులు పొన్నం, తుమ్మల**



**హైదరాబాద్,ఆగస్టు16:** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని, అందుకు తగిన విధంగా పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. అభ్యర్థి ముఖ్యం కాదని, అది పార్టీ చూసుకుంటుందని అన్నారు. మనమంతా ఐక్యంగా పోరాడి కాంగ్రెస్ సత్తా చాటాలని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ బూత్ ఇన్‌ఛార్జ్‌లు, ముఖ్య నేతలతో మంత్రులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. ఎర్రగడ్డ డివిజన్‌లో నేతలంతా ఐక్యంగా పని చేయాలని, అభ్యర్థి ఎవరైనా కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. ఎర్రగడ్డ డివిజన్ బూత్ కో-ఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు-చేసుకోవాలన్నారు. ఎర్రగడ్డ డివిజన్‌లో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. బూత్‌ల వారీగా డివిజన్‌లో ఉన్న 46 బూత్‌ల పరిధిలో సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తామని వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తే అది రాష్ట్ర అభివృద్ధికి సంకేతం అవుతుందన్నారు. తామంతా అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని మంత్రులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత అజారుద్దీన్ సహా స్థానిక నేతలు పాల్గొన్నారు.

# వర్ష నష్టాలు జరక్కుండా చూడండి

**కల్వర్టుల, కాజ్‌వేల వద్ద అప్రమత్తం**

**ఆర్ అండ్ బి అధికారులకు సూచన**

**అధికారులతో సమీక్షించిన మంత్రి కోమటిరెడ్డి**



**హైదరాబాద్,ఆగస్టు16:** తెలంగాణ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆర్‌అండ్‌బీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశించారు. అధిక వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, వంతెనల వివరాలపై ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షించారు. వరద ప్రవాహాలకు రాష్ట్ర వ్యాప్తంగా 454 చోట్ల ఆర్ అండ్ బీ రోడ్లు దెబ్బతిన్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. 629 కిలో మీటర్ల రోడ్డు దెబ్బతిన్నట్లు- అధికారులు నివేదిక ఇచ్చినట్లు- చెప్పారు. రోడ్ల మరమ్మత్తులపై పనులు ప్రారంభించినట్లు- పేర్కొన్నారు. గత ప్రభుత్వం వేసిన నాణ్యతా రహిత రోడ్ల వల్లే ఇలాంటి పరిస్థితులు ఏర్పాడ్డాయని ఆరోపించారు. భారీ వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన రోడ్ల డ్యామేజీపై అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..భారీ వర్షాల కారణంగా 22 చోట్ల రోడ్లు తెగిపోతే వెంటనే 4 చోట్ల తాత్కాలిక పునరుద్ధరణ చేసినట్లు- మంత్రి వెంకట్ రెడ్డి చెప్పుకొచ్చారు. 171 చోట్లలో ఇంకా కాజ్ వే, కల్వర్టులు వద్ద వరద ప్రవాహం ఉన్నట్లు- పేర్కొన్నారు. 108 రాకపోకలకు ఇబ్బంది ఉన్న ప్రాంతాలను గుర్తించినట్లు- చెప్పారు. 71 చోట్ల క్లియర్ చేయగా.. మిగతా చోట్ల సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు- వివరించారు. వాగుల వెంట 58 కి.మీ రోడ్డు కోతకు గురైందని, అందులో 378 మీటర్ల రోడ్డును ప్రభుత్వం మూసివేసిందని తెలిపారు. మొత్తంగా 147 చోట్లలో కాజ్ వే, మైనర్ బ్రిడ్జిలు, కల్వర్టులు తాత్కాలికంగా, శాశ్వతంగా పునరుద్ధరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు- వెల్లడించారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అవసరమైతే తప్ప రావొద్దని మంత్రి సూచించారు. వర్షాలు తగ్గుముఖం పట్టేవరకు కల్వర్టులు, లో లెవెల్ వంతెనలు, కాజ్ వేల వద్ద ఇంజినీర్లు విధిగా తరచూ క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలన్నారు. ప్రాణనష్టం జరగకుండా ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలన్నారు. అందుకు పోలీస్, విద్యుత్, రెవెన్యూ, నీటిపారుదల, పంచాయతీ రాజ్ శాఖల విభాగాలతో ఆర్ అండ్ బీ అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రజా రవాణాకు ఎక్కడా ఇబ్బంది లేకుండా తెగిన రోడ్లు, కల్వర్టులు వద్ద తాత్కాలిక పునరుద్ధరణ చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. అధికారులు జిల్లా హెడ్ క్వార్టర్స్‌లోనే ఉండాలని, క్షేత్ర స్థాయి పరిస్థితులు ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు..

### లయన్స్ క్లబ్ ,,అధ్యక్షులు సత్యాంజనేయులు,,,,



**నమస్తే భరత్,,,16. 8. 2025 అనారాయణపేట జిల్లా :** మఖ్తల్ భీమా ఆధ్వర్యంలో పట్టణంలోని ఎల్లమ్మ కుంట రోడ్ లో ఉన్న గురుకుల పాఠశాలలో లయన్స్ క్లబ్ మఖ్తల్ అధ్యక్షుడు సత్యాంజనేయులు సహకారంతో విద్యార్థులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా కంటి సమస్యలు ఉన్న వారికి మందులను అందజేశారు. కంటి ఆరోగ్యానికి సహకరించే కూరగాయలు, పండ్లు, ఆహారం తీసుకోవాలని సూచిం చారు. సర్వేంద్రియానాం నయనం ప్రధానం అన్న చందాన కంటి చూపును జాగ్రత్తగా కాపాడుకోవాలని అన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మఖ్తల్ అధ్యక్షుడు సత్యాంజనేయులు, కార్యదర్శి అంజన్ ప్రసాద్, కోశాధికారి ఆడెం సత్యనారాయణ, జోన్ చైర్మన్ సూగురు జైపాల్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ మామిళ్ల పృథ్వీరాజ్, సభ్యులు అంబాదాస్ రావు, వాకిటి రమేశ్, కంటి వైద్య నిపుణులు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## మేడారం ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు



**నమస్తే భారత్ ములుగు తేదీ, 15/08/2025 శుక్రవారం :** ఇటీ వల జరిగిన సౌత్ ఇండియా WFSKO కరాటే ఛాంపియన్ 2025 ఆదివారం 3వ తారీఖు రోజున ఖమ్మం M B గార్డెన్ బై పాస్ రోడ్డు సందేశ్ కరాటే అకాడామీ నిర్ణయించిన కరాటే పోటీలకు మేడారం ఇంగ్లీష్ మీడియం విద్యార్థునిలు సూర్యషాటోఖాన్ కరాటే అకాడామీ పాల్గోన్నారు విద్యార్థిని విద్యార్థులు పాలొగొన్నారు మేడారం విద్యార్థినిలు గోల్డ్ మోడల్స్ P,ప్రవళిక T,శ్వేత , M, లత సాదించారు సిల్వర్ మోడల్స్ P, నిహారిక , A సిరిచందన ,K సిరివల్లిక బయ్యక్క పేట గ్రామానికి చెందిన చంద విశాల్, అఖిల్, సుశాంత్, కటా విభాగంలొ గోల్డ్ మోడల్, సిల్వర్ మోడల్ సాదించారు జెండా ప్రోగ్రాం యందు విద్యార్థిని, విద్యార్థులకు P G H M సాయి బాబా,కోకేర, రమేష్, సుతరి రమేష్, ఏకంబ్రం , సుశీల మేడం తదితర ఉపాధ్యాయ బృందం బహు కరణ చేసినారు ఇందులో భాగంగా కరాటే మాస్టర్స్, చంద హనుమంతరావు,గొంది, లక్ష్మనమూర్తి కుర్సం రవి అభినందించారు.

## హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడదాం.

### విహెచ్ పి జిల్లా ఉపాధ్యక్షులు యంగాలి రాములు



**ఉట్కూర్ మండలం / నమస్తే భారత్ :** నారాయణపేట్ జిల్లా ఉట్కూర్ మండల పరిధి లో జరిగిన కార్యక్రమం లో హిందువులు అందరూ, హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడదామని వి హెచ్ పి జిల్లా ఉపాధ్యక్షులు యంగలి రాములు కోరారు. శనివారం ఉట్కూరులోని మెయిన్ బజార్ లో విశ్వహిందూ పరిషత్ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా కాషాయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువుల్లో జాగృతం చేసేందుకు 1964 లో ముంబాయి లోని సాందీపని ఆశ్రమంలో విశ్వహిందూ పరిషత్ ను స్థాపించడం జరిగిందని ఆయన అన్నారు. విశ్వ హిందు పరిషత్ పరిషత్ మత, మందిరాల పరిరక్షణ తో పాటు అన్యమతంలో మారిన వారిని మళ్లీ హిందూ ధర్మంలోకి తీసుకురావడానికి అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. లోక కళ్యాణం కోసం హిందువుల్లో జాగృతం చేస్తుందని తెలిపారు. సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరు పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. గ్రామాల్లో వీహెచ్ పి కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భీమరాజు, ప్రఖండ అధ్యక్షులు వెంకట్ నారాయణ, ఆర్ఎస్ఎస్ నాయకులు నరసింగప్ప, నాయకులు అనిల్, భరత్, భాస్కర్, కొందన్ గోపాల్, రణవీర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతి గర్వించదగిన నేత వాజ్ పేయ్.భాజపా బూత్ కమిటీ అధ్యక్షులు సి.అశోక్ కుమార్



**ఉట్కూర్ మండలం / నమస్తే భారత్ :** భారతజాతి గర్వించదగిన నేత మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారి వాజ్ పేయ్ అని భాజపా బూత్ కమిటీ అధ్యక్షులు సి అశోక్ కుమార్ కొనియా డారు. శనివారం మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో వాజ్ పేయ్ 7 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం సి.అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రధానిగా వాజ్ పే దూరదృష్టి వల్లే నేడు దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతుందన్నారు. భారతజాతికి శాంతి మంత్రం జపించడమే కాదు యుద్ధ తంత్రం కూడా తెలుసని నిరూపించిన గొప్ప నాయకుడని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు మహేష్ గౌడ్ పత్తి ఆంజనేయులు, రఘు,తిరుపతి,డి.నరసింహ,ర మేష్,ఎం.నరేష్,నవీన్ గౌడ్,బడే సాబ్,రాములు, ఓంకార్, ఎం.కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి: టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు



**నారాయణపేట జిల్లా / నమస్తే భారత్ :** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐ పి యస్ ఆదేశాల మేరకు,శనివారం రోజు నారాయణపేట ప్రధాన రోడ్డు ఏక్లాస్పూర్ చౌరస్తాలో నారా యణపేట పోలీసులు ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించి సరియైన పత్రాలు లేని వాహనాలకు 49 కేసులకు గాను 23,500/- రూపాయల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. వాహనదారు లకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడు్ూతూ.వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు సరైన పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు.వాహనాలు నడిపే సమయంలో తప్పకుండా హెల్మెట్, సిట్ బెల్ట్ ధరించాలని తెలిపారు.మితిమీరిన వేగంతో వాహనాలను నడపరాదు అని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ చేయరాదు, వాహనాలకు సంబంధించిన ఆర్సి, లైసెన్స్ ఇన్సూరెన్స్ తప్పకుండా కలిగి ఉండాలని ఎస్ఐ తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించి పోలీసు వారికి సహకరించాలని ఎస్ఐ తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని కోరారు.

# మొన్న సమస్యలను తెలుసుకున్నాడు నేడు పరిష్కారం

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్
### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు

**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్ 16:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో 9 వార్డు లో ఇటీవల షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ బీర్లప్ప కాలనీ, జి హెచ్ ఆర్ కాలనీ, కిషన్ నగర్ రోడ్డు లో పర్యటనలో భాగంగా కాలనీ వాసులు సమస్యలు తెలుసుకునీ,ఈ రోజు కాలనీ వాసులు సమస్యలు పరిష్కరించన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్, ఈ మూడు కాలనీ లో టాన్స్ పర్ఫర్ లను ప్రారంభించన్నా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు,, అనంతరం 6 వార్డు సాయిబాబా కాలనీ, టీచర్ కాలనీ లో పర్యటన చేసిన కాలనీ వాసులు సమస్యలు అడిగి తెలుసుకున్నారు, తర్వలో మీ సమస్యలు అని పరిష్కారం అవుతుంది హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్,పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, సీనియర్ నాయకుడు అగ్గనూర్ బస్వ%శీ%, చెంది తిరుపతి రెడ్డి కృష్ణ రెడ్డి,, మహ్మద్ ఇబ్రహీం, శ్రీశైలం గౌడ్,కొప్పునూరి ప్రవీణ్,రజిత ముబారక్ అలీ ఖాన్, మాధువులు యాదవ్, రాజు నాయక్, నీరటి వాసు,ఖదీర్, రవితేజ, ఇసాక్, కృష రెడ్డి,రామన్ తేజ, శ్రీకాంత్ ,శ్రీను నాయక్, ప్రవణ్, కిరణ్,గంగమోని సత్తయ్య, సుదర్శన్,మంగ అశోక్,ప్రదీప్,శివ వెంకన్న బాబు, చందయ్య శ్రీనివాస్,,తదితరులు పాల్గొన్నారు.









# రాజోలు గ్రామంలో పలు శిలాఫలకాల ధ్వంసం

**నమస్తే భారత్ కురవి :** కురవి మండలం రాజోలు గ్రామంలో గత ప్రభుత్వ బి.ఆర్.ఎస్ హయాంలో డోర్నకల్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు డి.ఎస్.రెడ్యానాయక్ సహకారంతో నిర్మించిన రాజోలు, చింతల తండ బి.టీ రోడ్డు, అత్తునూరి నాగన్న ఇంటివద్ద నిర్మించిన సీసీ రోడ్డు అలాగే రాజోలు వరదరాజ స్వామి దేవాలయం వద్ద నిర్మించిన సీసీ రోడ్ల ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాలను గత రాత్రి కొందరు గుర్తు తెలియని దుండగులు ద్వసం చేసి కూల్చి వేసినారు.ఇది ముమ్మాటికి కావాలని, రాజకీయంగా చేసిన పని అని గ్రామ మాజీ సర్పంచ్ షేక్ మస్తాన్,బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ కార్యదర్శి చెవుల.వెంకన్న ఆరోపించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో మాజీ శాసనసభ్యులు డి ఎస్ రెడ్యా నాయక్ సహకారంతో గ్రామంలో ప్రతి బజారుకు సి.సి రోడ్లు వేయడం జరిగింది. అలాగే గ్రామం నుండి ప్రతి తండాకు వెళ్ళ దారులన్నింటికి బీటీ రోడ్లు వేయడం జరిగింది.గ్రామంలో రోడ్లు ఒక్కటే కాదు హాస్పటల్ బిల్డింగు సుమారు కోటి 30 లక్షలతో స్కూలు బిల్డింగులు మంచినీటి వాటర్ ట్యాంకులు ఇంకా అనేక రకాల అభివృద్ధి పనులను చేయడం జరిగింది. వీటన్నింటికి కూడా ప్రారంభోత్సవాలు చేసుకుని గ్రామస్తులు విజయవంతంగా అనుభవిస్తున్నారు. ఇటువంటి అభివృద్ధి పనులను చేసిన బిఆర్ఎస్ పార్టీకి గ్రామంలో ఉన్నటువంటి మంచి పేరును రూపుమాపాలని ఒక కుట్రపూరితంగా మేము ఏర్పాటు చేసినటువంటి శిలాఫలకాలను ధ్వంసం చేసి రాజకీయంగా కుట్రలు చేస్తున్నారని ఇటువంటి వారిని ప్రజలు గమనిస్తున్నారని వారికి తగిన సమయంలో ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు గ్రామంలో శిలాఫలకాల ధ్వంసం ఒకటే కాదు గ్రామ పాఠశాలలో కూడా రేకులను ధ్వసం చేసి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న సదరు దుండగులను వారిని ప్రోత్సహిస్తున్న వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని పోలీసు వారిని కోరారు. దుశ్చర్యల వలన గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి ఎటువంటి నష్టం లేదని రాబోయే కాలంలో మాజీ శాసనసభ్యులు రెడ్యా నాయక్ నాయకత్వములో రాజోలు గ్రామంలో, అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో పోతుల రామ్మూర్తి , బస్వ వీరేష్, రాజగోళ్ల సత్యనారాయణ, నల్ల ఉపేందర్, పోచారపు నాగేశ్వరావు, మేకల మల్లయ్య బొడ్డు, జగన్, పరిపూర్ణాచారి, షేక్ సైదులు, తదితరులు పాల్గొన్నారు.







# ట్యాంకు బండ్ పై పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ కు బిజ్వార్ మహేష్ గౌడ్ వినతి

**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్:**హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వంతో చర్చించి విగ్రహ ఏర్పాటుకు కృషి చేయాలని భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ కు గౌడ సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ శనివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు .గత ప్రభుత్వంలో మాజీ మంత్రివర్యులు వి.శ్రీనివాస్ గౌడ్ గారు హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని మరియు మూడు కోట్ల రూపాయలను శాంక్షన్ చేస్తున్నట్లు మెమో నెంబర్ 3347/డి/ 2021 తో తేదీ 30/11/22 ఉత్తర్వులు ఇచ్చారని,ట్యాంక్ బండ్ పై సాగర్ పార్క్ వద్ద స్థల పరిశీలన చేసి విగ్రహాన్ని ఏర్పాటుచేసే క్రమంలోనే ఎన్నికల కోడ్ రావడం వలన పనులు ఆపివేశారని తెలిపారు.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు



రెండు సంవత్సరాలు అవుతుందని ఇప్పటివరకు అక్కడ ఎలాంటి కార్యక్రమాలు చేపట్టలేదని పేర్కొన్నారు.గత సంవత్సర మే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారని ఇప్పటివరకు ఏర్పాటు చేయలేదని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుతం పాపన్న గౌడ్ జయంతిని అధికారికంగా నిర్వహించడం హర్షనీయమే అని అయితే ఈ నెల 18 వ తారీకున ట్యాంక్ బండ్ పై పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా గౌరవ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ గారిని మరియు పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ లను కలిసి ప్రభుత్వంతో చర్చించి తక్షణ మే భూమి పూజ చేసి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం తో పాటు జనగామ జిల్లాను పాపన్న గౌడ్ జిల్లాగా పేరు పెట్టేట ట్లు మరియు పెండింగ్‌లో ఉన్న గీతా కార్మికుల ఎక్స్ గ్రేషియా లనువిడుదల చేసేవిధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు.

# చౌడమ్మగుట్టలో ఆంజనేయ స్వామి పల్లకి సేవ

**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్ 16:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని పవిత్ర క్షేత్రమైన చౌడమ్మగుట్ట ఆంజనేయ స్వామి ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణంలో పల్లకి సేవ ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు పేపర్ శ్రీనివాస్, చెక్కల శ్రీశైలం ప్రత్యేక పూజలు చేసి స్వామివారి పల్లకీ మోసే సేవలో పాల్గొన్నారు. ఆంజనేయ స్వామివారి కటాక్షం ఎల్లప్పుడూ భక్తులపై ఉండాలని వారు ప్రార్థించారు.భజన బృందం గానాల మధ్య, మహిళా భక్తులు,అన్నదాన సభ్యులు, గ్రామస్తులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని భక్తి ప్రవంతి నింపారు.ఈ పవిత్ర సేవలో గడ్డమీది రమేష్,అన్నారం కుమార్ గౌడ్, వేణు గౌడ్, లక్ష్మాయ గౌడ్, యాదగిరి గౌడ్ రాజు, ప్రవీణ్ తదితరులు స్వామివారి సేవలో నిమగ్నమై, ఈ దివ్యమైన క్షణానికి సాక్షులయ్యారు.పల్లకీ సేవ సఫలమైందని, ఇలాంటి అవకాశం కల్పించిన ఆలయ కమిటీ, అర్చకులకు జర్నలిస్టులు మరియు భక్తులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.





# తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ (ఎన్ యు జె ఐ)యూనియన్ అనుబంధం ఆధ్వర్యములో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభ కి రావాలని జర్నలిస్టులకు ఆహ్వానం.

**నమస్తే భారత్ (ప్రతినిధి ప్రశాంత్ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఆగస్టు 16)** భద్రాచలంలో ఆగస్టు 23 శనివారం గిరిజన అభ్యుదయ భవన్ చర్ల రోడ్ నందు మహాసభ కి జర్నలిస్టులు అందరూ ఉదయం 9.00 గంటలకి చేరుకోవలెను.ఈ కార్యక్రమానికి విచ్చేయుచున్న ముఖ్య అతిథులు:

1,యూనియన్ వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్.
2,రాష్ట్ర సెక్రటరీ జెనరల్ ఎస్ సురేష్ యాదవ్.
3,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్(ఎస్ పి) రోహిత్ రాజు.
4,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,
5,భద్రాచలం ఎస్ హెచ్ ఓ(సి ఐ)నాగ రాజు.6, గోరెంట్ల జానకి రామయ్య స్టేట్ లీగల్ అడ్వైజర్.7,ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు భద్రాచలం డివిజన్ కమిటీ.
8,సోమపాక రాజ బాబు అసోసియేట్ ప్రెసిడెంట్ భద్రాచలం.

ఈ జిల్లా మహాసభ కి మన యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు అందరూ %ఽ%జిల్లా కమిటీ సభ్యులు అందరూ%ఽ%భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న యూనియన్ సభ్యులు అన్ని నియోజకవర్గాల నుండి,మండలాల నుండి వస్తున్నారు కావున ఈ మహా సభను మనం జయప్రదం చేసుకుందాం.ఈ మహా సభలో జర్నలిస్టులకు ఒక అవగాహన సదస్సు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించాలని రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాల మేరకు ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేయనైనది.మధ్యాహ్నం 3 గంటల నుండి 4 గంటల వరకు ఈ సదస్సులో ముఖ్య అతిథులు గా హాజరవుతున్న జిల్లా ఎస్ పి రోహిత్ రాజు,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు చేతులు మీదుగా జర్నలిస్టులకు యూనియన్ గుర్తింపు సర్టిఫికెట్ లు అందజేయడం జరుగును,ముఖ్య అతిథులు కి పూల దండలతో, శాలువాలతో సత్కారం కార్యక్రమం ఉంటుంది.ఎవరైనా అతిథులకు సత్కారం చేయదలచిన వారు ముందుగా మీ పేర్లు తెలియజేసి మీరు కూడా సత్కరించవచ్చు.సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు కమిటీలో చేర్పులు మార్పులు,నూతన సభ్యత్వాలు ప్రక్రియ, యూనియన్ లో ఉన్న సభ్యులు పలు అంశాలు మీద హాజరైన పెద్దలు మాట్లాడతారు.మన యూనియన్ తరుపున గుర్తింపు సర్టిఫికెట్ లు,సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరికి యూనియన్ ఐ డి కార్డులు,హెల్త్ కార్డులు,ప్రమాద భీమా పథకం,అక్రిటిడేషన్ కార్డు లు,జర్నలిస్ట్ పిల్లలకు స్కూల్ ఫీజులో 50 పరసెంట్ రాయితీ,ఇండ్ల స్థలాలు,జర్నలిస్టులపై నమోదు అవుతున్న అక్రమ కేసులు,స్టేట్ లీగల్ అడ్వైజర్ సలహాలు సూచనలు ,యూనియన్ నీ బలోపేతం చేయడం పలు అంశాలు పై వివరంగా మన సభ్యులకు వివరించడం జరుగుతుంది.కావున జిల్లాలో ఉన్న ప్రతి ఒక్కరు హాజరై ఈ మహా సభను జయప్రదం చేయాలని తెలియజేస్తున్నాం.

Volume : 1
Issue No : 74
Sunday,august,17,2025
ఆదివారం,
ఆగష్టు 17, 2025
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# ఆగస్ట్ 18న చలో అమన్ గల్ బందును విజయవంతం చేద్దాం

**లోకల్ వ్యాపార ఉద్యోగాలకై పోరాటం..**
**మార్వాడి గో బ్యాక్ బందుకు పిలుపునిచ్చిన వ్యాపారస్తులకు సహకరిద్దాం మద్దతిద్దాం**
**టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపాగ జంగయ్య మాదిగ తెలిపారు**






**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్ 16:** మార్వాడి వ్యాపారస్తులకు వ్యతిరేకంగా లోకల్ వ్యాపారులు చేస్తున్న పోరాటం రోజురోజుకు మరింత ఉధృతం అవుతుంది. నార్త్ ఇండియా నుంచి తెలంగాణకు వచ్చి తమకు ఉపాధి ఉద్యోగాలు లేకుండా చేస్తున్నారని, తాము ఎలా బతకాలంటూ స్థానిక వ్యాపారస్తులు స్థానిక నిరుద్యోగులు వాపోతున్నారు. "మార్వాడి వ్యాపారస్తులు గో బ్యాక్" అంటూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆమనగల్లులో లోకల్ వ్యాపారస్తులందరూ కలిసి ఆగస్ట్ 18న స్వచ్ఛందంగా బందుకు పిలుపునిచ్చారు. అందుకు మన స్థానిక సంపండ కుల వృత్తులందరూ స్థానిక నిరుద్యోగులందరూ చలో ఆమనగల్ బందును విజయవంతం చేద్దాం మన స్థానిక వ్యాపారస్తులకు నిరుద్యోగస్తులకు సహకరిద్దామని సింగపాగ జంగయ్య మాదిగ కోరారు.

# గౌతమ్ మోడల్,,,హై స్కూల్లో కృష్ణాష్టమి, వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు,,






**,నమస్తే భరత్,,16/8/2025/ నారాయణపేట జిల్లా**మరికల్ మండలం,,మన గౌతమ్ మోడల్ హై స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూరచంద్ర ఫౌండేషన్ అధినేత సూర్య మోహన్ రెడ్డి గారు విచ్చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి గౌతం మోడల్ హైస్కూల్ కరస్పాండెంట్ రాజేందర్ రెడ్డి గారు ప్రిన్సిపల్ రాధిక మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# గుర్రం వెంకన్న సేవలు అభినందనీయం

**హెడ్మాస్టర్ శశిధర్**



**నమస్తే భారత్ :-మరిపెడ** ఎంపీపీస్ రాంపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుర్రం వెంకన్న సేవలు అభినందనీయం ,అనుస రణీయం అని జిల్లాపరిషత్ రాంపురం ప్రధానోపాధ్యాయులు శశిధర్ అన్నారు. తాను పనిచేస్తున్న పాఠశాల కోసం వారి యొక్క నేస్తం మిత్రులు, వాకర్స్ మిత్రులు , ఫ్యామిలీ ఫ్రెండ్స్ మిత్రులు మరియు ఇంకా కొంతమంది దగ్గరి మిత్రుల నుండి సేకరించిన రూపాయలు 9000/- లతో ఆహుజ కంపెనీ సౌండ్ సిస్టంను తీసుకొని రాంపురం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా పాఠశాలకు ఇవ్వడం జరిగిందిఈ సందర్భంగా శశిధర్ మాట్లాడుతూ పాఠశాలకు వచ్చిన మొదటి రోజు నుండి మొదలుకొని ఇప్పటివరకు పిల్లల అవసరాలు తీర్చడానికి, పాఠశాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు గతం లో పిల్లలకు నోట్ పుస్తకాలు, పెన్నులు,పెన్సిల్ లు,నవోదయ పుస్తకాలు ఇవ్వడం జరిగిందని ఇప్పుడు ప్రార్థన సమయంలో, మరియు వివిధ రకాల కార్యక్రమాల నిర్వహణకు ఉపయోగపడే సౌండ్ సిస్టం ను తీసుకు రావడం ఎంతో ఉపయోగం అన్నారు వెంకన్న గారిని తోటి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం కనకం గణేష్, శ్రీధర్, కిన్నెర శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు బందు పరశురాములు తదితరులు పాల్గొన్నారు

# తొమ్మిదవ వార్డులో సమస్యలను వెంటనే పరిష్కరించాలని

**సీపీఎం టౌన్ కార్యదర్శి దొంతు సోమన్న డిమాండ్ చేశారు**



**నమస్తే భారత్ :-మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం టౌన్ కార్యదర్శి దొంతు సోమన్న డిమాండ్ చేశారు స్థానిక మున్సిపాలిటీ కేంద్రంలోని తొమ్మిదవ వార్డులో బీరువాల జగదీషు గల్లీలో ఉన్న రోడ్డు పూర్తిగా కూడా నీటిమయంతో ఉన్నది అని సిపిఎం టౌన్ కార్యదర్శి దొంతు సోమన్న అన్నారు, ఈ బజార్లో మున్సిపాలిటీ వాళ్లు తట్టేడు మట్టి పోసిన పాపన్న పోలేదని అన్నారు, ఈ బజార్లో రోడ్లు లేదు వీధిలైట్లు లేవు, అని వాపోయారు, ఇప్పటికైనా మున్సిపాలిటీ కమిషనర్ స్పందించి, ఈ వార్డులో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో సిపిఎం పక్షాన దశగా ఉద్యమాలు చేస్తామని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఓర ఉపేంద్ర, ధనలక్ష్మి, దొంతు మమత, నరేష్ తదితరులు పాల్గొన్నారు

# యాదగిరి కళా రంగానికి చేసిన సేవలు ప్రశంసనీయం



**నమస్తే భారత్ :-తొర్రూరు:**కళాపిపాసి, సామాజిక సేవకుడు నడిగడ్డ యాదగిరి కళారంగానికి చేసిన సేవలు ప్రశంసనీయమని శివ యాద్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు నడిగడ్డ శైలజ అన్నారు. నడిగడ్డ యాదగిరి జయంతిని పురస్కరించుకొని శివ యాద్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ తో కలిసి శైలజ మాట్లాడుతూ తొర్రూరు వాసి నడిగడ్డ యాదగిరి సామాజిక, కళారంగాల్లో విశేష కృషి చేశారని, ఆయన ఆశయ సాధనకు అంకితమవ్వాలని సూచించారు. మెగాస్టార్ చిరంజీవి స్ఫూర్తితో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేవరకొండ శ్రీనివాస్, వెల్తూరి మల్లేశం, మిట్టకొల లక్ష్మణ్, అంగన్వాడీ టీచర్లు సుకన్య, ప్రమీల, ఫిరోజా పాల్గొన్నారు.

# జివిఆర్ సిహెచ్ పి మరియు జనరల్ మేనేజర్ కార్యాలయంలలో మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యుల సమావేశం








**నమస్తే భారత్ (ప్రతినిధి ప్రశాంత్ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఆగస్టు - 16)** సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్. బలరాం గారి ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు గారి దిశా నిర్దేశాలతో కొత్తగూడెం ఏరియాలోని ఉదయం జే.వి.ఆర్ సి.హెచ్.పి లోని ఉద్యోగులకు మరియు సాయంత్రం జిఎం ఆఫీస్ ఉద్యోగులకు, జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిఎం గారు మాట్లాడుతూ తేదీ.12.08.2025 నుండి 14.08.2025 వరకు మరియు 16.08.2025 18.08. 2025 రోజులలో మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం మన కొత్తగూడెం ఏరియా నందు జరుపుకుంటున్నట్లుగా అందులో భాగంగా ఈరోజు ఉదయం జే.వి.ఆర్.సి.హెచ్.పి ఉద్యోగులకు సాయంత్రం జిఎం ఆఫీస్ ఉద్యోగులకు, జిఎం ఆఫీస్ కాన్ఫరెన్స్ హాల్లో మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, బొగ్గు వినియోగత పెరిగినందువలన నాణ్యతతో కూడిన బొగ్గు ఉత్పత్తిని చేసి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును రవాణా చేసి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో అధిగమించి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని మన సంస్థ, మన గని మన బాధ్యతలను వివరించే ఇటువంటి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా మన సంస్థ యొక్క స్థితిగతులను తెలుసుకొనుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే ప్రతి ఒక్కరూ అంకితభావంతో సమిష్టి కృషితోనే ఇది సాధ్యమని, నాణ్యత గల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచుదాం మరియు సంస్థను ముందుకు తీసుకుపోదాం అని తెలియజేయడం జరిగింది. అనంతరం డిజిఎం (ఐఈడి) ఎన్.యోహాన్ గారు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం యొక్క ఉద్దేశమును అనగా సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీ పనితనం, ఉత్పత్తి వ్యయం మరియు ఉద్యోగుల సంక్షేమ కొరకు సింగరేణి సంస్థ తీసుకుంటున్న సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన ఉద్యోగులందరికీ వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిఎం గారితో పాటు ఎజిఎం (ఫైనాన్స్) కే. హనా సుమలత, ఏరియా ఇంజనీర్ కే.సూర్య నారాయణ రాజు, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహాన్, డిజిఎం (పర్సనల్)జి.వి.మోహన్ రావు, డిజిఎం (ఈఎం) కే సోమశేఖర్ రావు, సీనియర్ పిఓ ఎం.మురళి, ఎస్ఈ (ఐఈడి) కే.ఆర్ నాగభూషణం, వివిధ విభాగాల అధిపతులు, ఇతర ఉద్యోగులు, అధికారులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

# రెడ్ అలర్ట్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

**ఈ రోజు సాయంత్రం మరియు రాత్రి భారీ వర్షం పడే అవకాశం: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్**

**నమస్తే భారత్ (ప్రతినిధి ప్రశాంత్ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఆగస్టు - 16)** వాతావరణ శాఖ తెలిపినట్లుగా, ఈ రోజు సాయంత్రం మరియు రాత్రి సమయంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రస్తుతానికి పెద్ద వర్షపాతం లేనప్పటికీ, రాత్రికి వర్షాల తీవ్రత పెరిగే అవకాశముందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ తెలిపారు. దీని నేపథ్యంలో జిల్లా రెడ్ అలర్ట్ లో ఉందని కలెక్టర్ పేర్కొని, అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండి వెంటనే గ్రామాలు, రైతులు, స్థానిక సిబ్బంది మరియు ప్రజలకు సమాచారాన్ని చేరవేయాలని ఆదేశించారు. రైతులు ముఖ్యంగా సాయంత్రం తర్వాత వాగులు, పొలాలకు వెళ్లకూడదని హెచ్చరిస్తూ, ప్రజలు జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రమాదాల సందర్భంలో లేదా సహాయం కావాలనిపించినప్పుడు, ఇప్పటికే ఏర్పాటు చేసిన కంట్రోల్ రూములను సంప్రదించవచ్చునని తెలిపారు. ప్రత్యేక కంట్రోల్ రూమ్ నంబర్లు:కలెక్టర్ ఆఫీస్, భద్రాద్రి కొత్తగూడెం ఏ పాల్వంచ 08744-241950 93929 19743 (వాట్సప్) సబ్ కలెక్టర్ ఆఫీస్, భద్రాచలం 08743-232444 93479 10737 (వాట్సప్) ఐ టి డీ ఏ, భద్రాచలం 79952 68352 జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండి, ఏవైనా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు పై నంబర్లకు సమాచారం ఇవ్వగలరని జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం, కోరారు.




# ధన్బాద్ గ్రామపంచాయతీ లొ 79వ స్వాతంత్ర్య వేడుకలు

**కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సునీల్ ఆధ్వర్యంలో**





**నమస్తే భారత్ ( ప్రతినిధి ప్రశాంత్ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఆగస్టు 15) :** చుంచుపల్లి మండలం ధన్బాద్ గ్రామపంచాయతీలొ. 79 వ స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొని ముందుగా స్వాతంత్రం కోసం త్యాగాలు చేసిన అమరవీరుల ఫోటోలకు గ్రామ పెద్దలు పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. అనంతరం. గొల్ల మల్లయ్య జాతీయ. జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ బ్రిటిష్ వారి పరిపాలనలో మనం 200 సంవత్సరాలు బానిసలుగా మగ్గడం జరిగింది. వారి వ్యాపార నిమిత్తం మన దేశం వచ్చి మన ఖనిజ సంపదను మొత్తం కొల్లగొట్టి భారతీయులను బానిసలుగా మార్చుకున్న తరుణంలో భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో వీరులు , మహానుభావుల త్యాగాల ఫలితమే ఈ స్వాతంత్ర దినోత్సవం అని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మన దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పాలి, దేశ పురోగతికి దోహదపడే సామర్థ్యం, పర్యావరణ పరిరక్షణ, చట్టాన్ని గౌరవించడం, తోటి వారికి సహాయపడటం, దేశ ప్రజల కోసం మంచి పనులు చేయడం, బాధ్యతాయుతమైన పౌరులుగా ఉంటూ దేశాభివృద్ధికి కృషి చేయడం వంటివి ప్రతి పౌరుడు చేయాలనే సూచించారు. ఈ కార్యక్రమానికి.సునీల్, నగేష్, కీర్తి కుమార్, శ్రీరాములు, సాయి, శేఖర్, భాస్కర్ రావు, మల్లయ్య, జె రాందాస్, శంకర్, సూరిబాబు, కీర్తి రవీందర్, ఈశ్వర్, హరిబాబు, డాక్టర్ రాము, జే భాస్కర్, శీను, భాస్కర్, డేవిడ్, నందన్, రచ్చ రవి, నరేష్, ప్రశాంత్ బాబు, ప్రేమ్ కుమార్ నాయక్, శ్రీదేవి నాయక్, నాగ, సౌజన్య, నాగలక్ష్మి, తులసి, పద్మ, తార, ఈశ్వరమ్మ, రాజ్యలక్ష్మి, సిహెచ్ తులసి, ఆకుల తులసి, పీహెచ్ భవ్య, కె ఉమా, అశ్విని, శారద, లక్ష్మి, పర్వీన్, తరణి చోటు, తదుపరులు పాల్గొన్నారు

# ఘనంగా ఆంజనేయ స్వామి శ్రావణ మాస ఉత్సవాలు





**నమస్తే భారత్ / మద్దూరు, కొత్తపల్లి :** మద్దూరు పట్టణ కేంద్రంలో శనివారం శ్రావణమాసం నాల్గవ శనివారాన్ని పురస్కరించుకొని పాత బస్టాండ్ శ్రీ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించారు సందర్భంగా ఉదయం జల్దీ బిందెతో స్వామి వారికి పవిత్ర జలాన్ని శోభాయాత్రగా తీసుకువచ్చి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదానం చేశారు. ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన రెట్టపట్ల కార్యక్రమంలో గెలుపొందిన వారికి వెండి కడియం బహుమతిగా ఇవ్వడం జరిగింది. ఇదే సందర్భంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా యువకులు ఉట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే కొత్తపల్లి మండలం అల్లిపూర్ గ్రామంలో తిరుమల స్వామి వారికి శ్రావణ మాసం నాలుగవ శనివారాన్ని పురస్కరించుకొని ఉదయం జల్ది బిందెలో పవిత్ర జలాన్ని పవిత్ర జలాన్ని తీసుకువచ్చి స్వామి వారికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యువకులు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# పాలకొల్లులో వేడుకకు మంత్రి లోకేష్ హాజరు

**అత్యంత వైభవంగా మంత్రి రామానాయుడు కుమార్తె శ్రీజ నిశ్చితార్థ వేడుక**
**మంత్రి లోకేష్ తో పాటు, వేడుకకు హాజరుకానున్న ప్రముఖులు**
**స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు, ప్రముఖుల రాకతో కొలహలంగా మారిన పాలకొల్లు**



**నమస్తే భారత్, పాలకొల్లు, ఆగస్టు -16 :** పాలకొల్లు హ్యాట్రిక్ ఎమ్మెల్యే, రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు కుమార్తె శ్రీజ నిశ్చితార్థం వేడుకలు ఆదివారం బ్రాడీపేట బైపాస్ రోడ్డు వద్ద ఎస్- కన్వెన్షన్ కళ్యాణ మండపంలో ఉదయం 7:16 గంటలకు నిర్వహించే నిశ్చితార్థ వేడుకకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హాజరుకానున్నారని మంత్రి కార్యాలయ ప్రతినిధి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి రామానాయుడు ఏకైక కుమార్తె శ్రీజ, పవన్ ల నిశ్చితార్థ మహోత్సవంలో మంత్రి లోకేష్ తో పాటు, రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, పలువురు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, టిడిపి, జనసేన, బిజెపి పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు, ప్రముఖులు విచ్చేయనున్నట్లు వారు తెలిపారు.

మల్కాజిగిరి | Volume : 1 Issue No : 74 | Sunday,august,17,2025 | ఆదివారం, ఆగష్టు 17, 2025 | నమస్తే భారత్ తెలుగు దినపత్రిక NAMASTHE BHARAT TELUGU DAILY


# సింగరేణి ఆధ్వర్యం లో ప్రకాశం స్టేడియం నందు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**నమస్తే భారత్ ప్రతినిధి ప్రశాంత్ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఆగస్టు -15)**కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం నందు సింగరేణి ఆధ్వర్యం లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సింగరేణి సంస్థ ఛైర్మన్ & మేనేజింగ్ డైరక్టర్ శ్రీ ఎన్.బలరాం, ఐఆర్ఎస్ గారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఎస్&పిసి సిబ్బంది స్కౌట్స్ కలర్ పార్టీ ముఖ్య అతిథిని వేదిక వద్దకు తీసుకొని రాగా, ముఖ్య అతిథి జాతీయ పతాకాన్ని ఛైర్మన్ & మేనేజింగ్ డైరక్టర్ శ్రీ ఎన్. బలరాం, ఐఆర్ఎస్ గారు ఎగురవేశారు. అంతకు ముందు సింగరేణి ప్రధాన కార్యాలయము నందు సింగరేణి డైరక్టర్(పా) శ్రీ గౌతమ్ పొట్రు, ఐఏఎస్ గారుప్రాజెక్ట్ ప్లానింగ్ కార్యాలయము నందు డైరక్టర్ (పి&పి) కె.వేంకటేశ్వర్లు గారు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అదే విధముగా సింగరేణి కార్పొరేట్ ఏరియా పరిధి లోని అన్ని డిపార్ట్మెంట్స్ మరియు సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు జాతీయ జెండా ను ఎగరవేశారు. అనంతరం సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది మరియు కొత్తగూడెం పట్టణం లోని వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, స్కౌట్స్ అండ్ గైడ్స్, కలర్ పార్టీ, బ్యాండ్ పార్టీ బృందాలు గౌరవ కవాతు వందనం(మార్చ్ ఫాస్ట్) చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ %ಡ% మేనేజింగ్ డైరక్టర్ శ్రీ ఎన్.బలరాం, ఐఆర్ఎస్ గారు ఆయన మాట్లాడుతూ సింగరేణి అధికారులు, కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు, ప్రభుత్వ అధికారులు, పురజనులు, విద్యార్థినీ విద్యార్థులు, స్థానిక ప్రజలు అందరికీ 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మన దేశ స్వాతంత్రం కోసం పోరాడిన వీరులకు, త్యాగ ధనులకు ఈ సందర్భంగా మనందరి తరపున ఘన నివాళులు అర్పిస్తున్నాను. స్వాతంత్రం సిద్ధించిన తర్వాత మన భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించింది. వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, వైద్యం, అంతరిక్ష పరిశోధనలు, శాస్త్ర, సాంకేతిక రంగాలలో ఎంతో ఉన్నతిని సాధించాం. ఒకప్పుడు ప్రతీ విషయంలోనూ ఇతర దేశాలపై ఆధారపడిన మనం ఇప్పుడు దాదాపు పూర్తిస్థాయిలో స్వావలంబన, స్వయం సమృద్ధి సాధించగలిగాం. ఈ క్రమంలో నేడు మన భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబడింది. ఇది మనకెంతో గర్వకారణం. త్వరలోనే మన భారతదేశం అన్ని రంగాలలో కూడా ప్రపంచంలో నెంబర్ వన్ స్థానానికి ఎదగాలని అందుకు భారతీయులుగా మన వంతు కృషి చేయాల్సిన బాధ్యత మనపై ఉందని తెలియజేసారు. 136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ దేశ అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషిస్తుంది, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గును అందించడమే కాక మరో నాలుగు రాష్ట్రాల విద్యుత్ అవసరాలు తీర్చడం కోసం తగినంత బొగ్గును సరఫరా చేయటం జరుగుతుంది. అలాగే 1,200 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు, మరో 245.5 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ను కూడా అందించడం జరుగుతుంది. అయితే సింగరేణి సంస్థను మరింత పటిష్టపరచడం కోసం, దేశాన్ని స్వయం సమృద్ధి దిశగా నడిపించడం కోసం మన కంపెనీ తన వంతుగా బొగ్గు ఉత్పత్తిని అనతి కాలంలోనే 100 మిలియన్ టన్నులకు పెంచాలని, థర్మల్ విద్యుత్ ను 3,000 మెగావాట్లకు, సోలార్ విద్యుత్ ను 5,000 మెగావాట్లకు పెంచాలని ప్రణాళికలు రూపొందించడం జరిగినది అని, ఇంతే కాకుండా నేటి ఆధునిక కాలంలో అత్యంత అవసరమై ఉన్న కీలక ఖనిజాల రంగంలోకి కూడా సింగరేణి సంస్థ ప్రవేశించాలని నిర్ణయించింది. త్వరలోనే పలు రకాల కీలక ఖనిజాల అన్వేషణలోనూ, ఉత్పత్తిలోనూ స్వయంగా కానీ, జాయింట్ వెంచర్ కంపెనీల ద్వారా గానీ ప్రవేశించనున్నదని తెలియజేస్తున్నాను. ఈ విధంగా సింగరేణి సంస్థ రాష్ట్ర దేశ అభివృద్ధికి పునరంకితమై పని చేస్తుందని ఈ శుభ సందర్భంగా ప్రకటిస్తున్నాను. అయితే ఇక్కడ కొన్ని విషయాలను మనం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. నేడు బొగ్గు మార్కెట్ లో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. గతంలో దక్షిణ భారతదేశంలో కేవలం సింగరేణి సంస్థ ఒక్కటే బొగ్గును ఉత్పత్తి చేస్తుండేది. కానీ ఇప్పుడు అనేక ప్రభుత్వ, ప్రైవేటు కంపెనీలు బొగ్గును ఉత్పత్తి చేస్తున్నాయి. ఈ కంపెనీలతో మనం పోటీపడే పరిస్థితి ఏర్పడింది. కోల్ ఇండియా వారు గత దశాబ్ద కాలంలో బొగ్గు ధరలను కేవలం 20 శాతం మాత్రమే పెంచగా, మన సింగరేణిలో ఉన్న ప్రత్యేక పరిస్థితుల వలన, ప్రతీ వేజ్ బోర్డుకు పెరుగుతున్న జీతాల వల్ల మనం బొగ్గు ధరలను క్రమంగా పెంచుతూ ఇప్పుడు 170 శాతం వరకు వచ్చాము. మన ఓపెన్ కాస్ట్ గనులు టన్ను బొగ్గుకు సగటున సుమారు 8 క్యూబిక్ మీటర్ల ఓబీ తీయాల్సి రావడం, భూగర్భ గనుల్లో కూడా ఉత్పత్తి వ్యయం పెరగడంతో మనం బొగ్గు ధరలను పెంచుకోవాల్సి వచ్చింది. ఇటీవల కాలం వరకు మన బొగ్గుకు డిమాండ్ ఉంది. కానీ పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం పెరగడం, ముఖ్యంగా సౌర, పవన విద్యుత్ పెద్ద ఎత్తున అందుబాటులోకి



రావడంతో ప్రస్తుతం మన బొగ్గుకు డిమాండ్ క్రమంగా తగ్గుతోంది. ఎందుకంటే మనకంటే తక్కువ ధరకి అంటే టన్నుకు దాదాపు రెండు వేల రూపాయలు తక్కువకు కోల్ ఇండియా సబ్సిడరీ కంపెనీలు బొగ్గును అమ్ముతున్నాయి. విదేశాల నుంచి కూడా చౌక ధరకే బొగ్గు లభిస్తుంది. ఈ పరిస్థితుల్లో మనతో ఎంతో అనుబంధం ఉన్న వినియోగదారులు కూడా మన బొగ్గు కొనడానికి ఆసక్తి చూపించటం లేదు. మన పక్కనే ఉన్న ఒడిశా రాష్ట్రంలోని మహానది కోల్ ఫీల్డ్స్ నుంచి గానీ, ఇతర కంపెనీల నుంచి కానీ వినియోగదారులు బొగ్గు కొంటున్నారు. గతంలో ఏడాదికి 110 లక్షల టన్నుల బొగ్గును మన నాన్ పవర్ సెక్టార్ వినియోగదారులు తీసుకునేవారు. కానీ ఈసారి 50 లక్షల టన్నుల కన్నా ఎక్కువ తీసుకోలేదు. కారణం మన బొగ్గు ధర ఇతరుల కన్నా ఎక్కువగా ఉండటమే. అలాగే మరో ప్రమాదకర పరిస్థితి ఏమిటంటే మన దగ్గర నుంచి సుమారు 90% బొగ్గును తీసుకుంటున్న థర్మల్ విద్యుత్ కేంద్రాల వాళ్ళు కూడా సింగరేణి సంస్థ బొగ్గు ధర ఎక్కువగా ఉంటుంది కాబట్టి తక్కువ ధరకు లభించే చోట బొగ్గు తీసుకోవడానికి అనుమతించాలి అని ప్రభుత్వాలను కోరుతున్నారు. మనతో ఉన్న ఇంధన సరఫరా ఒప్పందాలను కూడా సడలించాలని ప్రభుత్వాలకు లేఖలు రాస్తున్నారు. ప్రభుత్వాలు అనుమతిస్తే ఇక సింగరేణి మనుగడ ప్రశ్నార్థకం అన్నట్లే. ఇది ప్రస్తుతం మన ముందున్న సవాల్..!

మన బొగ్గు ధర తగ్గాలంటే మన ఉత్పత్తి ఖర్చు తగ్గించుకోవాలి. ఉత్పత్తి ఖర్చు తగ్గించాలంటే మన యంత్రాలు, మనం షిఫ్ట్ లో ఉన్న ఎనిమిది గంటల సమయాన్ని సంపూర్ణంగా వినియోగించాలి. అప్పు మన ఉత్పత్తి పెరుగుతుంది, ఉత్పాదకత పెరుగుతుంది అప్పుడు బొగ్గు అమ్మకం ధర తక్కువ చేసినప్పటికీ నష్టం ఉండదు. మన వినియోగదారులు మనతోనే ఉండాలి అంటే ప్రస్తుతం మనం కనీసం టన్నుకు వెయ్యి రూపాయలైనా బొగ్గు ధరను తగ్గించాల్సిన గత్యంతరం లేని పరిస్థితులు మన ముందుకు వచ్చాయి. ఈ సవాళ్ళను స్వీకరించి, బొగ్గు ధరను తగ్గించుకుంటేనే తప్ప మనకు భవిష్యత్తు లేదు...బొగ్గు ధరతో పాటు బొగ్గు నాణ్యత కూడా ఎంతో ప్రధానమైన అంశం. వినియోగదారులకు మనం ఇస్తామన్న గ్రేడు బొగ్గును సరఫరా చేయాల్సిన బాధ్యత మనపై ఉంది. గ్రేడ్ ఏమాత్రం తగ్గినా సరే కోట్లాది రూపాయల పెనాల్టీలు చెల్లించాల్సి వస్తుంది. ఇప్పటికే వినియోగదారులు బొగ్గు ధర ఎక్కువగా ఉందని, తగ్గించాలని కోరుతున్నారు, దీనికి తోడు మనం హామీ ఇచ్చిన గ్రేడ్ బొగ్గు ఇవ్వనట్లయితే వారి విశ్వాసాన్ని మరింతగా కోల్పోయే ప్రమాదం ఉంది కాబట్టి గనుల వద్ద, సీహెచ్ పీ ల వద్ద నాణ్యత పెంపుదలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

సింగరేణి సంస్థను అనేక కష్ట సమయాల్లో బయటకు తీసుకొచ్చిన చరిత్ర మీకు ఉంది, పోరా పటిమ ఉంది. పని చేసే సత్తా ఉంది. ఈ సందర్భంగా మీరు కంపెనీ మనుగడ గురించి లోతుగా ఆలోచించి పని సంస్కృతిని మెరుగుపరచడానికి కృషి చేయాలి. ప్రతి ఒక్కరూ ఇవ్వబడిన షిఫ్టులో ఎనిమిది గంటలు సమయాన్ని సద్వినియోగం చేయాలి. ప్రతీ షిఫ్టులో భారీ యంత్రాలను ఎనిమిది గంటల సమయం వినియోగించేలా చూడాలి. సంస్థ ఉంటేనే మనం ఉంటాం, సంస్థ నిలబడాలంటే వినియోగదారులు మనతో ఉండాలి, వినియోగదారులు మనతో ఉండాలంటే బొగ్గు ధర తగ్గాలి, బొగ్గు ధర తగ్గించాలంటే మనం బాగా పనిచేయాలి. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ దృష్టిలో పెట్టుకొని కృషి చేస్తారని ఆశిస్తున్నాను. సంస్థలో ఇప్పుడు 25,000 మంది వరకు యువ కార్మికులు ఉన్నారు. యువ కార్మికులు తలుచుకుంటే సాధ్యం కానిది ఏమీ లేదు. సీనియర్ కార్మికుల నుంచి పని మెలకువలు తెలుసుకుంటూ, వారితో కలిసిమెలిసి రక్షణతో పనిచేస్తూ లక్ష్యాలు సాధించాలని కోరారు. సింగరేణి సంస్థను పది కాలాల పాటు నిలపాలనే ఉద్దేశంతోనే వివిధ రకాల వ్యాపార విస్తరణ చర్యలు కూడా చేపట్టడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కొత్త గనులను సాధించుకోవడం జరిగింది. ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్ ను ఈ మధ్యనే ప్రారంభించాము, కొత్తగూడెంలో వీకే ఓపెన్ కాస్ట్ గనిని, ఇల్లందులోని రొంపేడు ఓపెన్ కాస్ట్ గనిని, రామగుండంలో రామగుండం కోల్ మైన్, బెల్లంపల్లిలోని గోలేటి ఓపెన్ కాస్ట్ గనులను త్వరలోనే ప్రారంభించబోతున్నాం. వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా





500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ ను మేడిపల్లి ఓపెన్ కాస్ట్ పాత సంపుపై ఏర్పాటు చేయబోతున్నాం. అలాగే గ్రీన్ హైడ్రోజన్, కార్బన్ డయాక్సైడ్ నుండి మిథనాల్ తయారీ ప్లాంట్ వంటివి చేపట్టబోతున్నాం అని అన్నారు. కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఇప్పటికే కోటి 25 లక్షల ప్రమాద బీమా పథకాన్ని అమలు చేయడం జరిగింది, కొత్త క్వార్టర్ల నిర్మాణం చేపట్టడం జరిగింది, కార్మికుల బిడ్డలకు కూడా సివిల్స్ లో లో ప్రిలిమ్స్ క్వాలిఫై అయినట్లయితే లక్ష రూపాయల ప్రోత్సాహక నగదు బహూకరించడం జరుగుతుంది, పలుచోట్ల కొత్తగా ఫంక్షన్ హాల్స్ నిర్మాణం చేపట్టి వాటిని ప్రారంభిచుకున్నామని తెలిపారు. సంక్షేమం విషయంలో సింగరేణి సంస్థ ఎప్పుడూ నంబర్ వన్ గా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదే సమయంలో క్రమశిక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందని స్పష్టం చేస్తున్నాను. హెడ్ ఆఫీస్ లో కూడా ఇటీవలనే ఫేస్ ఐడెంటిఫికేషన్ ద్వారా అటెండెన్స్ అనే పద్ధతిని ప్రవేశ పెట్టడం జరిగింది ఇదే పద్ధతి ఇతర గనులలో కూడా ప్రవేశపెట్టడం జరుగుతుంది అని తెలిపారు. ఉద్యోగుల్లో క్రమశిక్షణ పెంపొందించడం ద్వారా మంచి ఉత్పాదకత సాధించాలన్నదే ప్రధాన లక్ష్యం. కాబట్టి కార్మికులు, అధికారులు అందరూ ఉత్పాదకత పెంపుదలకు, పని గంటలు సద్వినియోగానికి సహకరించాలని ప్రతి ఒక్కరూ ఇది నా సంస్థ అనే భావనతో పనిచేయాలని కోరారు. అనంతరం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సంధర్భముగా సింగరేణి లోని 11 ఏరియాల నుండి ఎంపిక చేసిన 13 మంది ఉత్తమ ఉద్యోగులయిన శ్రీ ఎం.మురళి, ట్రామర్, కేటికే-1 ఇంక్లయిన్, భూపాల పల్లి ఏరియా , కే.కృష్ణ, ఈపి ఆపరేటర్,ఓసి-2, ఆర్జి-III ఏరియా, శ్రీ ఎన్.మల్లేష్, మల్టీ జాబ్ వర్కర్, అడ్రియాల ప్రాజెక్ట్, అడ్రియాల (ఏఎల్పి) ఏరియా, శ్రీ జే.లక్ష్మయ్య , ఈ.పి.ఆపరేటర్,ఓసిపి--III, ఆర్జి--II ఏరియా, శ్రీ ఆర్.లక్ష్మీనారాయణ, ఈ.పి.ఆపరేటర్, జిడికే-సిఎం(2,2ఏ&5), ఆర్జి-I ఏరియా, శ్రీ రామ్ కిషన్, ఈపి హెల్పర్/గ్రీసర్, గోలేటి సిహెచ్పి, ఆర్జి-I ఏరియా, శ్రీ రామ్ కిషన్, ఈపి హెల్పర్/గ్రీసర్, గోలేటి సిహెచ్పి, బెల్లంపల్లి ఏరియా, శ్రీ పి.అంకులు, కోల్ కట్టర్, కాశిపేట్ 1 ఇంక్లయిన్, మందమర్రి ఏరియా, శ్రీ ఏ.మధుసూదన్ రావు, ఫోర్మన (మెకానికల్) డిహెచ్, ఎస్ఆర్పి-3 & 3ఏ ఇంక్లయిన్, శ్రీరాంపుర్ ఏరియా, శ్రీ ఏ.ఆంజనేయులు, ఈపి ఆపరేటర్, పికెఓసి-II, మణుగూరు ఏరియా, శ్రీ బి.సీతారాములు, ఫిట్టర్, కేఓసి, ఇల్లందు ఏరియా, శ్రీ బి.కుమార కృష్ణ, టెండల్, పివికే-5 ఇంక్లయిన్, కొత్తగూడెం ఏరియా, శ్రీ జే.పర్సయ్య, సీనియర్ ఆసిస్టంట్, ఎస్టిపిపి, శ్రీ జి.వెంకట రావు, సీనియర్ లా ఆఫీసర్, లా డిపార్ట్మెంట్, హైదరాబాద్ లను సన్మానించారు. అనంతరం కొత్తగూడెం లోని వివిధ కళాశాల మరియు పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. ం(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ శ్రీ జి.వి.కిరణ్ కుమార్ గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో ముఖ్య అతిథిగా ఛైర్మన్ %ಡ% మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరాం, ఐఆర్ఎస్ గారు, విశిష్ఠ అతిథులుగా కొత్తగూడెం శాశన సభ్యులు శ్రీ కునంనేని సాంబ శివ రావు గారు, డైరక్టర్(ఈ&ఎం) డి.సత్యనారాయణ రావు, డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(పి&పి) కె.వేంకటేశ్వర్లు, సింగరేణి డైరక్టర్(పా) శ్రీ గౌతమ్ పొట్రు, ఐఏఎస్ , గుర్తింపు సంఘం (ఏఐటియూసి) జనరల్ సెక్రటరీ కే.రాజ్ కుమార్, ప్రాతినిధ్య సంఘం(ఐఎన్టియూసి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, సింగరేణి సిఎంఓఏఐ ప్రెసిడెంట్ టి.లక్ష్మి పతి గౌడ్, కార్పొరేట్ పరిధిలోని వివిధ శాఖల జనరల్ మేనేజర్లు, వివిధ శాఖల అధిపతులు, యూనియన్ నాయకులు, ఉత్తమ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, వెల్ఫేర్ సిబ్బంధి, ఎస్%ಡ%పిసి సిబ్బంధి, సేవ సెక్రటరీలు, ఇతర అధికారులు, ఉద్యోగులు, కళాకారులు మరియు కళాశాల మరియు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# బహుజన చక్రవర్తి శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రు నాయక్

### ఈ విగ్రహం కేవలం రాయి కాదు, మన చరిత్రకు సాక్ష్యం, మన భవిష్యత్తుకు ప్రేరణ

**నమస్తే భారత్ :-మహబూబాబాద్ :**మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కురవి గేట్ సమీపం లో ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రునాయక్ మహబూబాబాద్ శాసనసభ్యులు మురళి నాయక్ పార్లమెంట్ సభ్యులు, పోరిక బలరాం నాయక్ ,డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి అనంతరం ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రు నాయక్ మాట్లాడుతూ. వరంగల్ ముద్దుబిడ్డ సర్వాయి పాపన్న ఒక ప్రజానాయకుడు, తెలంగాణ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 16వ శతాబ్దానికి చెందిన శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. సామాన్య ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడు. 20 కోటలను ఆక్రమించి గోల్కొండ కోట మీద బహుజన జండా ఎగరవేసి అతని జీవితం ధైర్యం, సాహసం మరియు ప్రజాసేవకు నిదర్శనం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మొఘలుల అరాచకాలకు వ్యతిరేకంగా గళమెత్తి, ఒక బలమైన రాయల రాజ్యం స్థాపించాడు. ఇతను మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదుర్కొన్న



మొదటి స్వతంత్ర భారతీయ నాయకుడిగా చరిత్రలో నిలిచారు. మొఘలుల నియమాలను ధిక్కరించి స్వతంత్ర పాలనకు నాంది పలికిన గొప్ప వ్యక్తి. ఆయన పేదవారికి, వెనుకబడిన తరగతులకు రక్షణ కలిగించడమే కాదు, వారి అభివృద్ధికి కూడా కృషి చేశారు. ప్రజలలో ధైర్యం నూరిపోసి, ప్రజాస్వామ్య విలువలు నిలబెట్టేందుకు శ్రమించారు. అతని సేవలు తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి గర్వకారణం. దొరలకు తలొగ్గని వీరుడు, ప్రజల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కేవలం ఒక వ్యక్తి కాదు ఆయన విప్లవానికి ప్రతీక, దమనానికి వ్యతిరేకంగా గళమెత్తిన సింహస్వరం. చిన్నచిన్న రైతులు, కూలీలు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన ధైర్యవంతుడు. రాజుల ఆడంబరానికి, దొరల దోపిడీకి వ్యతిరేకంగా ప్రజల కోసం స్వరాజ్యాన్ని సృష్టించాలని కలగన్న మొదటి నాయకులలో ఒకరు. ఆయన పోరాటం మనకు చెబుతోంది అధికారం ఎప్పటికీ ప్రజలకే చెందాలి, దోపిడీ, అన్యాయం ఎక్కడ ఉన్నా దానికి ఎదురు నిలబడాలి. అనే చాటి చెప్పిన వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఈ విగ్రహం కేవలం రాయి కాదు, మన చరిత్రకు సాక్ష్యం, మన భవిష్యత్తుకు ప్రేరణ. ఇలాంటి మహోన్నతమైన వ్యక్తి విగ్రహాన్ని నా చేతుల మీదుగా ఆవిష్కరించడం నా జన్మ ధన్యం. గౌడ కులస్థుల పోరాట పటిమను చూపిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని మన జిల్లా కేంద్రంలో .గౌడ కులస్థులు అందరూ ఏకమై నేడు ఈ పోరాట యోధుడు శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణకు ఎంతో కృషి చేశారు అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నా కొడుకు చదువుకు సాయం చేయండి

**ఢిల్లీ వర్సిటీలో సీటు సాధించిన కొడుకు వంశీ**
**ఫీజు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు**
**ఆదుకోవాలని తల్లి వేడుకోలు**



**నమస్తే భారత్ :-పాలకుర్తి:**ఢిల్లీ యూనివర్సిటీలో సీటు సాధించిన తన కొడుకు ఫీజులు కట్టలేక ఓ తల్లి బాధపడుతోంది. ఫీజు కట్టే చివరి తేదీ దగ్గర పడుతుండడంతో ఏం చేయాలో అర్థం కాక సతమతమవుతోంది. వివరాల్లోకి వెళ్తే.. జనగామ జిల్లా పాలకుర్తి మండలం కొండాపురం పెద్ద తండాకు చెందిన భూక్య మాజికి ఇద్దరు కూతుర్లు, ఓ కుమారుడు ఉన్నారు. 20 ఏళ్ల నుంచి భర్తకు మతిస్థిమితం లేకపోవడంతో ఇండ్లల్లో, హోటల్లో పనిచేస్తూ మాజి తన కూతుర్లిద్దరిని డిగ్రీ వరకు చదివించి పెళ్లి చేసింది. చివరివాడైన కొడుకు వంశీని ఇంటర్ వరకు చదివించింది. ఇటీవలే వంశీ ఆలిండియా ప్రవేశ పరీక్ష రాసి ఢిల్లీ యూనివర్సిటీలో బీఏ ఆనర్స్ పొలిటికల్ సైన్స్ కోర్సులో సీటు సాధించాడు. అడ్మిషన్, హాస్టల్ ఫీజు లక్ష రూపాయలకు పైగా ఉండటంతో అంత డబ్బు కట్టలేక వంశీ ఇబ్బంది పడుతున్నాడు. ఈ నేపథ్యంలోనే తన కొడుకు చదువుకు సహకరించాలని తల్లి మాజీ దాతలను వేడుకుంటోంది. దాతలు 7674852691 ( భూక్య కళ్యాణి) నెంబర్ కి ఫోన్ పే చేసి తన కొడుకు పై చదువులకు సహాయం చేయాలని కోరుతోంది పేద తల్లి మాజి.

# ఈ నెల 18న శంషాబాద్ లో నిర్వహించే వికలాంగుల, చేయూత సభను విజయవంతం చేయాలి

**పెన్షన్ దారుల సభకు ముఖ్య అతిథిగా హాజరుకానున్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**
**పెన్షన్ పెంపు కోసం సెప్టెంబర్ 9న పరేడ్ గ్రౌండ్లో లక్షలాది మందితో పెన్షన్ దారుల గర్జన మహాసభ.**
**రేవంత్ రెడ్డి మాట నిలుపుకోవాలి**
**పెన్షన్ దారుల శక్తి ఏంటో ప్రభుత్వానికి చూపిస్తాం..**
**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ.**









**నమస్తే భారత్, రాజేంద్రనగర్, ఆగస్ట్ 16.**కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ లు రూ 6000 కు అలాగే అన్ని రకాల చేయూత పెన్షన్లు రూ.4000 పెంచి అర్హులైన ప్రతిఒక్కరికి అందజేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజక వర్గం శంషాబాద్ మండల పరిధిలో శనివారం మల్కారం, కాచారం, చౌదరిగూడ గొల్లపల్లి, చిన్నగాలకొండ గ్రామాల్లో పెన్షన్ చైతన్య సభలు నిర్వహించడం జరిగింది. ఈ సభల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న రంగారెడ్డి జిల్లా ఇంచార్జిలు ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, ఎం ఎస్ పి రాష్ట్ర సీనియర్ నాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగలు పాల్గొని మాట్లాడుతూ " కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా పెన్షన్ దారులకు ఇచ్చిన హామీని నెరవేర్చకుండా, కొత్త పెన్షన్లు మంజూరు చేయకుండా నెలకు వెయ్యి కోట్ల చొప్పున 20 వేల కోట్ల రూపాయల బడ్జెట్ ను పక్కదారి పట్టించి కాళ్లులేనొల్ల, చేతులు లేనోళ్ల, కండ్లు లేనోళ్ల పెన్షన్ దబ్బులను ఎగగొట్టడం రేవంత్ రెడ్డి సర్కార్ కు తగదని మండిపడ్డారు. పెన్షన్ మీదనే ఆధారపడి జీవించే పేదల సమస్యలపై ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెన్షన్ పెంచరు.. ప్రతిపక్షం అడగరు..? ఇద్దెక్కడి న్యాయమని ప్రశ్నించారు. అందాల పోటీలకు, భూస్వాములకు రైతు భరోసాకు, అభివృద్ధి పేరుతో, యాడ్ ల పేరుతో వేల కోట్లు ఖర్చు పెడుతున్నప్పుడు, కాళ్ళు, కళ్ళు, మాట్లాడలేని వికలాంగులకు, వయసు మీద పడిన వృద్ధులకు, భర్త లేకుండా బిడ్డలను పోషించే శక్తీ లేని వితంతువులకు, తీవ్రమైన రోగాలతో చావుతో సావాసం చేస్తున్న కండరాల, రక్త హీనత కల్గిన ఇతర రోగులకు పెన్షన్ పెంచకుండా ఎందుకు అన్యాయం చేస్తున్నావో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పెన్షన్ దారుల బాధల్ని పట్టించుకోని ప్రభుత్వానికి మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో పోరాటాల ద్వారానే గుణపాఠం చెప్తమని అందుకోసం సెప్టెంబర్ 9 లోపు పెన్షన్ పెంచకపోతే 9న పరేడ్ గ్రౌండ్లో లక్షలాది మందితో పెన్షన్ దారుల గర్జన మహాసభ నిర్వహించి పెన్షన్ దారుల శక్తి ఏంటో ప్రభుత్వానికి చూపిస్తామని అన్నారు. పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ పేదల కోసం జరిగే చేయూత పెన్షన్ దారుల సభ శంషాబాద్ బేగం ఫంక్షన్ హాల్ నందు జరుగుతున్న నేపథ్యంలో ప్రతి గ్రామం నుండి పెన్షన్ దారులు వేలాదిగా కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సభలో ముఖ్య అతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు పాల్గొంటారని అందుకు ప్రతి గ్రామం నుంచి వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత బీడీ కార్మికులు చేయూత పెన్షన్ దారులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్పీ ఎస్ శంషాబాద్ ఇంచార్జి కొత్తూరు రమేష్ మాదిగ, అధ్యక్షులు భాస్కర్ మాదిగ రాష్ట్ర బాధ్యులు మంగళారం రత్నం మాదిగ, MSF శంషాబాద్ నాయకులు పాల మహేష్ మాదిగ,MSFజిల్లా అధ్యక్షులు నాని భానుప్రసాద్ మాదిగ పాల్గొన్నారు.

# పెద్దతూప్రా వద్ద చెరువులో తెగిపడ్డ 11 కెవి విద్యుత్ తీగలు

**వెంటనే స్పందించిన విద్యుత్ అధికారులు**



**నమస్తే భారత్ , రాజేంద్రనగర్, ఆగస్ట్ 16.** మండల పరిధిలోని పెద్ద తుప్పర వద్ద చెరువులో కె.వి విద్యుత్ తీగలు తెగిపడడంతో స్థానికులు సమాచారం అందించడంతో వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి సవరించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని పెద్ద తుప్పర వద్ద చెరువులో కేవీ విద్యుత్ తీగలు తెగిపడడంతో స్థానికుల సమాచారం తోటి విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు పెద్దతో ప్రజలు పూర్తిగా నిండిపోవడంతో ముందుకు వెళ్లడానికి ఇబ్బంది కలగడం బోట్ సహాయంతో చెరువులో కెళ్ళి కె విజ్ఞప్తిగాలని తిరిగి పునరుద్ధరించి అందుబాటులోకి తీసుకురావడం జరిగింది అని తెలిపారు. అధికారుల సాహసానికి స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# ఉపాధ్యాయురాలు రాజమణికి పూర్వ విద్యార్థుల ఘన సత్కారం

**కవిటం హైస్కూల్లో ప్రతిభా విద్యార్థులకు 1992-95 బ్యాచ్ పూర్వ విద్యార్థులు బహుమతులు అందజేత సుమారు రూ.50 వేలు విలువ చేసే పుస్తకాలు, ఫైల్స్, జ్ఞాపకాలు పంపిణీ**



**నమస్తే భారత్, పోడూరు, ఆగస్టు - 16:** చదివిన పాఠశాల అభివృద్ధిలోనూ.. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సత్కరించడంలోనూ.. అదే పాఠశాలలో వారి తర్వాత చదువుతూ చదువుతున్న ప్రతిభ విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఆగస్టు 15 ఒక గొప్ప వేడుక. స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడంతోపాటు గురువులను పూజించి విద్యార్థులకు ప్రోత్సాహంగా నిలవడం పరిపాటిగా మారింది. ఈ శుభ పరిణామానికి కవిటం పూర్వ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా, అందరికీ ఆదర్శంగా, పేద విద్యార్థులకు అండగా విద్యాభివృద్ధికి కీలక భూమిక చాటే పాటు పడటం లో వీరి సేవలు విశేషం. ఈ పూర్వ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు ప్రేమ్ కుమార్ తో పాటు తోటి ఉపాధ్యాయులు సహకారంగా నిలవడం స్ఫూర్తిదాయకం. పోడూరు మండలం కవిటం హై స్కూల్ (1992– 95)మొదటి బ్యాచ్ పూర్వ విద్యార్థులు నాటి బయాలజీ ఉపాధ్యాయురాలు కె కవిత రాజమణిని ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందించి ఘనంగా సత్కరించారు. ప్రస్తుతం ఆమె పోదూరు మండలం పెనుమదంలో పనిచేస్తున్నారు. ప్రతి ఏటా ఆరు నుండి పదవ తరగతి వరకు ప్రతి ప్రసాదించిన విద్యార్థులకు మొదటి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో స్వతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం ప్రథమ, ద్వితీయ, తృతీయ, మరియు బెస్ట్ స్టూడెంట్ అవార్డు బెస్ట్ టీచర్ అవార్డు అప్రిరేషన్ అవార్డులను అందజేశారు. కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రేమ్ కుమార్, స్కూల్ టీచర్ బొక్కా శేషగిరిరావు, గ్రామ సర్పంచ్ పూర్ణిమ, గ్రామ టీడీపీ నాయకులు గుబ్బల అప్పన్న స్వామి, ఊడిగా శ్రీనివారావు, పూర్వ విద్యార్థులు సత్తి వెంకట సీతారామకృష్ణ రెడ్డి, రజాక్, చిరంజీవి, గవరయ్య,గుబ్బల శ్రీనివాస్, వీరవల్లి శ్రీనిబాబు పాల్గొన్నారు

# వరద పోటుకు దెబ్బతిన్న పోలవరం ప్రాజెక్ట్ ఎగువ కాఫర్ డ్యాం సీపేజ్



**పోలవరం, ఆగస్టు 16 :** గత పది రోజులుగా ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు పోలవరం ప్రాజెక్ట్‌కు వరదనీరు పోటెత్తింది. దీంతో ఎగువ కాఫర్ డ్యాంలో కొంత భాగం పాడైనట్టు తెలుస్తోంది. 10 అడుగుల వెడల్పు, 8 అడుగుల లోతున కాఫర్ డ్యాంకు డ్యామేజ్ వాటిల్లినట్టు చెబుతున్నారు. ఇప్పటికే 2022 ఆగస్ట్ భారీ వరదలకు ఎగువ కాఫర్ డ్యాం సీపేజ్ కొంతమేర దెబ్బతింది.దిగువన బట్రస్ డ్యాం నిర్మాణం, ఎగువన ఎత్తు, వెడల్పు పెంచిన చోటే ఇప్పుడు కొంతమేర నిర్మాణం దెబ్బతిన్నట్టు సమాచారం. అయితే, దీనివల్ల పెద్దగా నష్టం లేదని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. దెబ్బతిన్న ప్రాంతంలో మరమ్మతులు కూడా పూర్తి చేసినట్టు అధికారులు వెల్లడించారు. కాపర్ డ్యాం నుంచి సీపేజ్ కొనసాగుతుండడంతో.. ఎప్పటికప్పుడు డీ వాటరింగ్ చేస్తూ డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు చేపడుతున్నట్టు తెలుస్తోంది.

# వైఎస్ భారతి కూడా ఫ్రీ బస్సులో ప్రయాణించవచ్చు మాజీమంత్రి కీలక వ్యాఖ్యలు



**అమరావతి:** ఆడబిడ్డలను వృద్ధిలోకి తీసుకురావాలన్న సిద్ధాంతమే తెలుగుదేశం పార్టీ విధానమని ఏపీడబ్ల్యూజేఎఫ్ ఛైర్ పర్సన్, మాజీ మంత్రి పీతల సుజాత అన్నారు. ఆనాడు ఎన్టీఆర్ మహిళల హక్కుల కోసం అనేక సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు డ్వాక్రా అనే విత్తనం వేసి.. నేడు కోటి మంది మహిళలు వాళ్ల కుటుంబాలకు ఆసరగా నిలిచేలా చేశారని ఆమె కొనియాడారు.మహిళలకు అవకాశాలు కల్పిస్తే ఏదైనా చేస్తారని, అద్భుతాలు సృష్టిస్తారని పీతల సుజాత ధీమా వ్యక్తం చేశారు. మహిళల కోసం స్త్రీ శక్తి పథకాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు రాష్ట్ర మహిళల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి మహిళలకు ఇచ్చిన కానుక స్త్రీ శక్తి పథకమని పేర్కొన్నారు. రాఖీ పండుగలా ఈ స్త్రీ శక్తి పథకాన్ని కూడా మహిళలంతా చిరస్థాయిగా గుర్తుపెట్టుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళల కోసం ఇలాంటి మంచి పథకాన్ని ప్రవేశపెడితే వైసీపీ పేటీఎం బ్యాచ్ వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్త్రీ శక్తి పథకంపై విమర్శలు చేయడం వైసీపీ నాయకుల దిగజారుడు తనానికి నిదర్శనమని విమర్శించారు.వైఎస్ భారతి కూడా జీరో ఛార్జీతో పులివెందుల నుంచి అమరావతికి రావొచ్చని సుజాత చెప్పుకొచ్చారు. అధికారంలోకి వచ్చిన ఏడాది లోపే చంద్రబాబు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నా మన్నారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం అందజేశామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తామని చెప్పి.. ఒక్కరికే పరిమితం చేశారని ఆరోపించారు. అమరావతి అభివృద్ధి, పోలవరం నిర్మాణం, రహదారుల విస్తరణ వంటి అనేక కార్యక్రమాలను వేల కోట్లతో చేపడుతు న్నట్లు పేర్కొన్నారు. రాబోయే నాలుగేళ్లలో మరిన్ని పథకాలను అమలు చేసి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్తామని సుజాత స్పష్టం చేశారు.

# ఉచిత ప్రయాణం అని చెప్పి మహిళల ఆశలను బస్సు టైర్ల కింద తొక్కేశారు వైసీపీ మహిళా నేత ఫైర్



**అమరావతి:** ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రారంభోత్సవం సందర్భంగా వైఎస్ జగన్‌పై మంత్రి నారా లోకేశ్ చేసిన వ్యాఖ్యలపై వైసీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వరుదు కల్యాణి నిప్పులు చెరిగారు. చెల్లితో రాఖీ కట్టించుకోలేని వాడు ఇప్పుడు మహిళల గురించి నీతులు చెబుతున్నాడని లోకేశ్ చేసిన వ్యాఖ్యలపై ఆమె మండిపడ్డారు. మీ మేనత్తలు ఏనాడైనా మీ నాన్న (చంద్రబాబు)కు రాఖీ కట్టారా అని నిలదీశారు. మీ ఇంటి శుభకార్యాల్లో మీ మేనత్తలను మీ నాన్న ఎప్పుడైనా పిలిచారా అని ప్రశ్నించారు. హెరిటేజ్‌లో మీ నాన్న మీ మేనత్తలకు ఎంత వాటా ఇచ్చారని నిలదీశారు. అసలు మహిళా గౌరవం గురించి మాట్లాడే అర్హత నారా లోకేశ్‌కు ఉందా అని నిప్పులు నెరిగారు. పవన్ కల్యాణ్ తల్లిని పది కోట్లు ఖర్చు చేసి మరీ లోకేశ్ తిట్టించలేదా అని ప్రశ్నించారు.స్త్రీ శక్తి పథకం ప్రారంభించలేమని.. ఇదో ఉత్తుత్రి డ్రామా అని వైసీపీ నేతలు అనేవాళ్లని.. ఇప్పుడు వాళ్లు తమ తలలు ఎక్కడ పెట్టుకుంటారని లోకేశ్ చేసిన విమర్శలపైనా వరుదు కల్యాణి తీవ్రంగా మండిపడ్డారు. ఉచిత బస్సు ప్రయాణం పేరుతో మహిళలను మోసం చేశారని విమర్శించారు. దుర్గమ్మ పాదాల చెంత చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకశ్ కలిసి మహిళలను మోసం చేశారని.. ఉచిత బస్సు పేరుతో మహిళల ఆశలను బస్సు టైర్ల కింద తొక్కేశారని ఆరోపించారు. ఏపీఎస్ఆర్టీసీలో 16 రకాల బస్సులు ఉంటే కేవలం ఐదు రకాల బస్సుల్లో, అది కూడా కొన్ని ప్రాంతాల్లోనే ఉచిత బస్సు ప్రయాణానికి అనుమతి ఇచ్చారని తెలిపారు. ఎన్నికల ముందు రాష్ట్రవ్యాప్తంగా అన్ని బస్సుల్లో ప్రయాణం చేయవచ్చని హామీ ఇచ్చారు కదా అని గుర్తుచేశారు. శ్రావణ శుక్రవారం రోజున మహిళలను చీటింగ్ చేశారని మండిపడ్డారు. సీఎం అంటే చీటింగ్ మాస్టర్‌గా మార్చేశారని చంద్రబాబును వరదు కల్యాణి ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అంటే కోతల ప్రభుత్వంగా మారిందని దుయ్యబట్టారు. రాష్ట్రంలోని 16 రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణానికి మహిళలకు అనుమతి ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ఉచిత బస్సు పథకం కింద పది, 15 బస్సులు మారితే గానీ తిరుపతి వెళ్లడం సాధ్యం కాదని తెలిపారు. లగేజీతో మహిళలు 15 బస్సులు మారి తిరుపతి వెళ్లగలరా అని ప్రశ్నించారు. తిరుపతి, శ్రీకాళహస్తి, కాణిపాకం, అన్నవరం, విజయవాడకు ఉచిత బస్సు ప్రయాణం లేదని పేర్కొన్నారు. అంటే రెండున్నర కోట్ల మంది మహిళలను మోసం చేసినట్లే కదా అని మండిపడ్డారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ ప్రత్యేక విమానాల ఖర్చులను తగ్గించుకుంటే మహిళలు అందరికీ ఉచిత బస్సు ప్రయాణం కల్పించవచ్చని స్పష్టం చేశారు

# ఉచిత బస్సు కేవలం ప్రయాణం కాదు నారా లోకేష్




**అమరావతి:** 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహిళల కోసం కూటమి ప్రభుత్వం స్త్రీ శక్తి పథకాన్ని కానుకగా ప్రకటించింది. సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన ఈ పథకాన్ని ప్రారంభించడం గర్వంగా ఉందని మంత్రి నారా లోకేష్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.ఎక్స్ లో చేసిన పోస్టులో ఇలా రాసుకొచ్చారు. ఉచిత బస్సు టికెట్ అనేది నమ్మకానికి నిదర్శనం... స్వేచ్ఛకు, గౌరవానికి ప్రతీక. ఇది ప్రయాణం కాదు ఓ కదలిక, స్వేచ్ఛాయుత, సమాన అవకాశం. స్త్రీ శక్తి ద్వారా ఏపీ ప్రభుత్వం మహిళల సాధికారితకు పట్టంకట్టింది. సోదరసోదరీమణులారా. ..ఈ ప్రయాణాన్ని వేడుకగా నిర్వహించుకుందాం. మీ ఫ్రీ బస్సు టికెట్ తో సెల్ఫీ దిగి ఈ ప్రపంచానికి సాధికారిత అంటే ఎలా ఉంటుందో చూపించండి అంటూ ట్వీట్ చేశారు.రాష్ట్రంలో సుమారు 2.62 కోట్ల మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా లాభం చేకూరనుంది. ఈ పథకం కోసం ప్రభుత్వం ప్రతి నెలా రూ.162 కోట్లు, సంవత్సరానికి దాదాపు రూ.1,942 కోట్లు ఖర్చు చేస్తోంది. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ వంటి అన్ని బస్సుల్లో మహిళలు ఎక్కడికైనా, ఎంతదూరమైనా రూపాయి కూడా చెల్లించకుండా ప్రయాణించవచ్చు. ప్రస్తుతం ఏపీఎస్ఆర్టీసీ 11,449 బస్సులను నడుపుతుండగా, వాటిలో 8,458 బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు. అంటే సుమారు 74 శాతం బస్సుల్లో స్త్రీ శక్తి పథకం కింద మహిళలు ఎలాంటి ఛార్జీలు లేకుండా వెళ్ళే వీలు ఉంటుంది.

# తిరుత్తణి సుబ్రహ్మణ్యస్వామికి టీటీడీ తరఫున శ్రీవారి సారె సమర్పణ



**తిరుమల :** ఆడికృతిక పర్వదినం సందర్భంగా తిరుత్తణి శ్రీ సుబ్రహ్మణ్యస్వామికి ( టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు శనివారం శ్రీవారి సారె సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో తిరుత్తణి ఆలయ చైర్మన్ శ్రీధర్, తమిళనాడు దేవాదయశాఖ జాయింట్ కమిషనర్ రమణి టీటీడీ చైర్మన్‌కు స్వాగతం పలికారు. అనంతరం మంగళవాయిద్యాల నడుమ చైర్మన్ బీ.ఆర్. నాయుడు టీటీడీ తరఫున పట్టు వస్త్రాలను తిరుత్తణి దివ్య క్షేత్రంలో సుబ్రహ్మణ్యస్వామికి సమర్పించారు. వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామివారి దర్శన అనంతరం ఆలయ అర్చకులు చైర్మన్ ఆశీర్వచనం అందించి, పట్టువస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.

# 30 ఏళ్లుగా ఏపీలో ఉగ్రవాదులు. అరెస్ట్ చేసిన ఐబీ అధికారులు




**సత్యసాయి:** జిల్లా కేంద్రంలో ఉగ్ర కదలికలతో తెలుగు రాష్ట్రాలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయి. అయితే.. ఇప్పటికే ఉగ్రవాది నూర్ మహమ్మద్ షేక్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు ఏపీలో ఉగ్ర కదలికలపై నిఘావర్గాలు, ఏపీ పోలీసులు ఫోకస్ పెట్టారు.ఇంకా ఉగ్రవాదులు ఉన్నారు..ధర్మవరంలో నూర్ మహమ్మద్ షేక్‌ను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. మహమ్మద్‌కు పాకిస్తాన్‌కు చెందిన జైషే మహమ్మద్ అనే ఉగ్రవాద సంస్థతో లింకులు ఉన్నట్లు ఇంటెలిజెన్స్ బ్యూరో(ఐబీ) గుర్తించింది. భారతదేశంలో నిషేధించిన ఉగ్రవాద సంస్థలకు చెందిన వాట్సప్ గ్రూపుల్లో సభ్యుడిగా ఉన్నట్లు ఐబీ అధికారులు పేర్కొన్నారు. ముస్లిం యువతను అతడు ఉగ్రవాదం వైపు మళ్లిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఆన్లైన్ కాల్స్ ద్వారా పాకిస్తాన్‌లోని జైషే మహమ్మద్, ఇతరులతో మాట్లాడినట్టు వివరించారు. అలాగే.. ఏపీలో ఇస్లామిక్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా(సీమీ) ఉగ్రవాద సంస్థతో సంబంధాలు ఉన్న స్టూడెంట్స్‌ను గుర్తించినట్లు అధికారులు చెప్పారు.ఏసీ మెకానిక్‌లుగా ఉగ్రవాదులు..ఏప్రిల్ 25న పది మంది అనుమానితులను నిఘా వర్గాలు గుర్తించాయని ఐబీ అధికారులు తెలిపారు. విజయవాడలో నలుగురు.. శివారు ప్రాంతాల్లో మరో ఆరుగురిని గుర్తించినట్లు చెప్పుకొచ్చారు. ఏసీ మెకానిక్లుగా, మసీదుల దగ్గర భిక్షాటన, బడ్డీకొట్లలో పనులు చేస్తూ.. సీమీకి పని చేస్తున్నారని పేర్కొన్నారు. జులై 2న అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో ఇద్దరు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్నట్లు గుర్తు చేశారు. 30 ఏళ్ల నుంచి ఈ ప్రాంతంలోనే మకాం వేసి ఉన్నట్లు ఇంటెలిజెన్స్ బ్యూరో గుర్తించినట్లు చెప్పుకొచ్చారు.తెరవెనక కుట్రలు..రాయచోటిలోని కొత్తపల్లి ప్రాంతంలో ఇళ్లు అద్దెకు తీసుకుని చీరల వ్యాపారం చేసుకుంటున్న సోదరులు అబూబకర్ సిద్ధిఖీ, మహమ్మద్ అలీ తెరవెనక భారీ బాంబు పేలుళ్లకు కుట్ర చేసినట్లు ఐబీ అధికారులు వెల్లడించారు. 2011లో బీజేపీ అగ్రనేత ఎల్కే ఆడ్వాణీ రథయాత్ర సందర్భంగా మధురైలో బాంబులు పేల్చడానికి కుట్ర చేశారని పేర్కొన్నారు. 1995లో చెన్నైలోని చింతాద్రిపేట హిందూ మున్నాని కార్యాలయంపై బాంబు దాడి కేసులోనూ ఇద్దరు సోదరులు నిందితులుగా ఉన్నట్లు గుర్తించినట్లు చెప్పుకొచ్చారు. అదే ఏడాది పార్సిల్ బాంబు పేల్చిన కేసులోనూ.. 1999లో చెన్నై, తిరుచ్చి, కోయంబత్తూర్, కేరళ ప్రాంతాల్లో వరసగా ఏడు చోట్ల బాంబు పేలుళ్లు జరిపిన ఘటనలో వీరిద్దరూ ప్రధాన నిందితులను తెలిపారు నిఘా పెంచిన ఏపీ పోలీసులుమే 18న విజయనగరంలో ఉగ్ర కుట్రలను ఏపీ పోలీసులు భగ్నం చేసిన విషయం తెలిసిందే. ఇద్దరు ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగిస్తున్న సిరాజ్, సమీర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు ఉగ్ర కార్యకలాపాలపై ఏపీ పోలీసులు , సంయుక్తంగా విచారణ చేపట్టింది. విజయనగరం, హైదరాబాద్, బెంగుళూరు, తమిళనాడులో భారీ పేలుళ్లకు కుట్ర పన్నినట్లు గుర్తించినట్లు చెప్పారు. అహీం అనే సంస్థతో ఉగ్ర కార్యకలాపాల విస్తృతికి సిరాజ్, సమీర్ స్లీపర్ సెల్స్ ఏర్పాటు చేశారని దర్యాప్తు బృందాలు గుర్తించినట్లు పేర్కొన్నారు. ముస్లిం మహిళలను వివాహం చేసుకున్న ఇతర మతస్తులను హతమార్చాలి అన్నది సిరాజ్ పథకంలో ఓ భాగమని నిర్ధారణలో తేలిందని చెప్పుకొచ్చారు. ఉగ్రవాదం వైపు యువతను మళ్లేంచేందుకు ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేశారని ఐబీ అధికారులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో భద్రత కట్టుదిట్టం చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.

# ఐపీఎల్ తరహాలో ఆంధ్రాలో ఏపీఎల్ నిర్వహిస్తాం ఎంపీ కేశినేని చిన్ని కీలక వ్యాఖ్యలు



**అమరావతి :** ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఏసీఐ అధ్యక్షుడిగా ఎంపీ కేశినేని చిన్ని, కార్యదర్శిగా ఎంపీ సానా సతీశ్, జాయింట్ సెక్రటరీగా విజయ్‌కుమార్, ట్రెజరర్‌గా దండమూరి శ్రీనివాస్ సహా 34 మందితో నూతన కమిటీ ఎన్నికైంది. మూడేళ్ల పాటు ఈ కమిటీ సేవలందించనుంది.ఈ ఎన్నికలకు నిమ్మగడ్డ రమేశ్ కుమార్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. కాగా, ఉపాధ్యక్ష అభ్యర్థి నరసింహారావు నామినేషన్‌ను తిరస్కరించారు. సకాలంలో నామినేషన్ వేయకపోవడంతో తిరస్కరించినట్లు వెల్లడించారు. ఈ ఉపాధ్యక్ష పదవికి సెప్టెంబర్ 16వ తేదీన మళ్లీ ఉప ఎన్నిక నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కేశినేని చిన్ని మాట్లాడుతూ.. మూడేళ్లలో రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. మౌలిక సదుపాయాలు కల్పించి.. జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఎక్కువ మంది క్రీడాకారులను తయారుచేస్తామని.. ఐపీఎల్ తరహాలో ఏపీఎల్ నిర్వహిస్తామని వెల్లడించారు. అసోసియేషన్ ప్రతిష్ట పెంచేలా పనిచేస్తామని అన్నారు.

# కుర్చీ వేయలేదని అలక కలెక్టర్‌పై సెటైర్లు మరో వివాదంలో ఎమ్మెల్యే మాధవిరెడ్డి



**కడప:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తనకు కుర్చీ ఇవ్వలేదని హంగామా చేసిన ఉదంతంపై కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి తాజాగా స్పందించారు. కడప పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో స్టేజిపై తనకు కుర్చీ వేయలేదని మాధవి రెడ్డి అలిగి.. అరగంటసేపు నిల్చొని వెళ్లిపోయారనే వార్త నిన్న వైరల్‌గా మారింది. తనకు సరైన మర్యాదలు చేయలేదని జేసీ అతిథి సింగ్‌పై కోప్పడ్డ వీడియో కూడా సోషల్‌మీడియాలో చక్కర్లు కొట్టింది. అయితే దీనిపై మాధవి రెడ్డి తాజాగా వివరణ ఇచ్చారు.కడప కలెక్టరేట్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవానికి అధికారులు తనను ఆహ్వానించారని మాధవి రెడ్డి తెలిపారు. అధికారుల ఆహ్వానం మేరకే తన కుటుంబసభ్యులతో కలిసి వెళ్లానని పేర్కొన్నారు. ఈ వేడుకలకు నాతో పాటు జిల్లాలోని పెద్దలు, విద్యాసంస్థల అధినేతలు, కుల, మత పెద్దలను ఆహ్వానించారని.. ఆ జాబితాకు సంబంధించిన వారికి కలెక్టర్, కలెక్టరేట్ సిబ్బంది ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని తెలిపారు. కానీ నిన్న స్వాతంత్ర్య వేడుకలకు వెళ్లే.. అక్కడ అతిథులు కూర్చోవడానికి ఏర్పాటు చేసిన స్థలంలో కూర్చునే అవకాశం లేదని చెప్పారు. మొత్తం కలెక్టరేట్ సిబ్బంది, పోలీసు అధికారులు, వాళ్ల సిబ్బందే ఆ కుర్చీల్లో కూర్చున్నారని వివరించారు. వారిని లేపించి తాను కూర్చోవడం పద్ధతి కాదని అనిపించిందని.. అందుకే నిల్చుని కార్యక్రమాన్ని వీక్షించి వెళ్లిపోయానని స్పష్టం చేశారు.ఇంత పెద్ద వేడుకకు అతిథులను పిలిచి.. వారు కూర్చోవడానికి వీలులేని విధంగా అరెంజ్‌మెంట్స్ చేసినందుకు కలెక్టర్‌కు కృతజ్ఞతలు అని వ్యంగ్యంగా తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అధికారుల కుటుంబసభ్యులు చేసుకునే కార్యక్రమంగా, వాళ్ల పండుగగానే భావించి అక్కడి నుంచి వెనుది రిగానని వెటకారంగా చెప్పారు. దీన్ని చాలా గొప్పగా ఆలోచించి, సోషల్‌మీడియాలో అంత సమయం కేటాయించి పెద్ద చర్చ చేసిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు అని ఎద్దేవా చేశారు.

# సబ్ జైలు నుంచి రిమాండ్ ఖైదీ పరారీ



**అమరావతి :** ఏపీలోని కడప జిల్లా ప్రొద్దుటూరు సబ్ జైలు నుంచి రిమాండ్ ఖైదీ పరారీ కావడం సంచలనం సృష్టించింది. పలు దొంగతనాల కేసులో జైలులో ఉన్న దువ్వూరు మండలం జిల్లెలకు చెందిన అంతరాష్ట్ర దొంగ మహ్మద్ రఫీ శనివారం ఉదయం సబ్ జైలు నుంచి గోడ దూకి పారిపోయాడు.ఒక చోరీ కేసులో ఈనెల 13న రఫీని అరెస్టు చేసిన రాజుపాలెం పోలీసులు నిందితుడిని ప్రొద్దుటూరు సబ్ జైలుకు తరలించగా ఇవాళ ఉదయం సబ్ జైలు నుంచి గోడ దూకి పరారయ్యాడు. విషయం తెలుసుకున్న జైళ్ల శాఖ డీఐజీ రవికిరణ్ విచారణ ప్రారంభించి సిబ్బంది నిర్లక్ష్యంపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రిమాండ్ ఖైదీ రఫీ పరారీ కావడం పట్ల పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు ప్రారంభించారు.

# ఆస్ట్రేలియా తొలి కోచ్ 'గ్రేటెస్ట్ ఓపెనర్' సింప్సన్ ఇకలేరు

ఆస్ట్రేలియా క్రికెట్‌పై చెరగని ముద్ర వేసిన మాజీ కెప్టెన్ బాబ్ సింప్సన్ కన్నుమూశాడు. టెస్టుల్లో ఆసీస్ ఆధిపత్యంలో కీలక పాత్ర పోషించిన ఈ ఆల్‌రౌండర్.. అనారోగ్యంతో 89 ఏళ్ల వయసులో తుదిశ్వాస విడిచాడు. సిడ్నీలోని తన నివాసంలో సింప్సన్ మరణించాడని ఆస్ట్రేలియా క్రికెట్ వెల్లడించింది. ఒక లెజెండరీ ఆటగాడిని కోల్పోయామని ట్వీట్ చేసింది ఆసీస్ బోర్డు. 'టెస్టు జట్టు సారథి, కెప్టెన్, కోచ్, జాతీయ సెలెక్టర్.. ఇలా ఎన్నో పాత్రల్ని పోషించిన బాబ్ సింప్సన్ ఆస్ట్రేలియా క్రికెట్‌లో ఒక శిఖరం లాంటివాడు. మా దేశంలో క్రికెట్ అభివృద్ధికి ఆయన ఎంతో సేవ చేశాడు. ఒక దిగ్గజ ఆటగాడిని కోల్పోయాం. ఈ బాధాకంమైన సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, మిత్రులకు సానూభూతి తెలియజేస్తున్నాం' అని క్రికెట్ ఆస్ట్రేలియా పోస్ట్‌లో వెల్లడించింది. పదహారేళ్లకే అరంగేట్రం విధ్వంసక ఆటగాడిగా పేరొందిన బాబ్ సింప్సన్ పదహారేళ్లకే ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు. న్యూ సౌత్ వేల్స్ జట్టు తరఫున ఆడిన అతడు లెగ్ స్పిన్నర్ కూడా. దేశవాళీలో ఆల్‌రౌండర్‌గా సత్తా చాటిన సింప్సన్ 1957లో జాతీయ జట్టుకు ఎంపిక య్యాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో శుభారంభాలు ఇస్తూ అనతికాలంలోనే విలువైన ఓపెనర్‌గా పేరు గడించాడు. 29 టెస్టుల్లో ఆస్ట్రేలియాకు సారథ్యం వహించిన సింప్సన్ 1968లో




రిటైర్మెంట్ ప్రకటించాడు. అయితే.. జట్టుకోసం 1977లో మళ్లీ జెర్సీ వేసుకున్నాడు. అప్పుడు అతడి వయసు 41 ఏళ్లు. మొత్తంగా 62 టెస్టుల్లో 46.81 సగటుతో రాణించాడు. స్లిప్‌లో చురుకైన ఫీల్డర్‌గా ప్రశంసలు అందుకున్న ఈ వెటరన్..ఈ బాధాకంమైన సమయంలో లెగ్ స్పిన్‌తో బ్యాటర్లను బురిడీ కొట్టిస్తూ 71 వికెట్లు తీశాడు.వీడ్కోలు తర్వాత 1986లో కోచ్‌గా పగ్గాలు చేపట్టాడు సింప్సన్. మరుసటి ఏడాదే జాతీయ సెలెక్టర్‌గా జట్టు ఎంపికలో కీలక పాత్ర పోషించాడు. క్రమశిక్షణ, కష్టపడేతత్వం కలిగిన ఆటగాళ్లనే తీసుకునే సంప్రదాయానికి శ్రీకారం చుట్టాడు సింప్సన్. అతడు సెలెక్టర్‌గా ఉన్నప్పుడే డేవిడ్ బూన్, డీన్ జోన్స్ స్టీవ్ వా, మెర్వ్ హ్యూస్ స్టార్లు ఆసీస్ క్రికెట్‌ను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లారు.

# పొట్టి క్రికెట్‌లో నయా సంచలనం ఎవరీ 'రాకెట్ రాహుజా

దేశవాళీ క్రికెట్‌లో మెరుపులు మెరిపించి ఆపై ఐపీఎల్‌తో టీమిండియా తలుపు తట్టిన కుర్రాళ్లు చాలామందే. ఇషాన్ కిషన్, యశస్వీ జైస్వాల్, అభిషేక్ శర్మ, రింకూ సింగ్.. తదితరులు తమ విధ్వంసక ఆటతో జాతీయ జట్టుకు ఎంపికయ్యారు. తాజాగా ఈ జాబితాలో యువ కెరటం తుషార్ రాహుజాచేరడం ఖాయమని పిస్తోంది. టీ20 ఫార్మట్‌లో జరిగిన తమిళనాడు ప్రీమియర్ లీగ్‌లో ఈ చిచ్చరపిడుగు పరుగుల వరద పారించాడు. బౌలర్ ఎవరైనా అతడు బౌండరీల మోత మోగించిన తీరుకు మాజీలు సైతం ఫిదా అయ్యారనుకో.ఐపీఎల్‌లో వరల్డ్ క్లాస్ బ్యాటర్లను వణికించిన వరుణ్ చక్రవర్తి, అశ్విన్ వంటి మేటి స్పిన్నర్లకు చుక్కలు చూపించాడీ హిట్టర్. టీఎన్‌పీఎల్‌లో వీరకొట్టుడుతో విరుచుకుపడిన డాషింగ్ బ్యాటర్ తమ జట్టు తిరుప్పూర్ తమిజాన్స్‌తొలిసారి విజేతగా నిలవడంలో కీలకమయ్యాడు. అందుకే.. కామెంటేటర్లు, అభిమానులు ముద్దుగా రాకెట్ రాహుజా అనే పేరుతో పిలుచుకుంటున్నారు. ప్రస్తుతం బుచ్చిబాబు టోర్నమెంట్‌లో తన తడాఖా చూపించేందుకు సిద్ధమవుతున్నాడీ యంగ్‌స్టర్. 'ఐపీఎల్‌లో ఆడాలనేది నా డ్రీమ్. అందుకోసం గట్టిగానే ప్రయత్నిస్తున్నా. పద్దెనిమిదో సీజన్లో ప్రియాన్ష్ ఆర్య తరహాలో విధ్వంసక బ్యాటింగ్ చేయగలను. కానీ, దురదృష్టవశాత్తూ అవకాశం దక్కలేదు. దాంతో, వేలం తర్వాత నా ఆటను మెరుపుపరుచుకోవడంపై దృష్టి సారించాను. ప్రస్తుతానికి బుచ్చిబాబు టోర్నమెంట్, సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీలో




రాణించడమే లక్ష్యంగా పెట్టుకున్నా' అని చెబుతున్నాడీ తుషార్. తమిళనాడు ప్రీమియర్ లీగ్‌లో మిడిలార్డర్ బ్యాటర్‌గా అదరగొడుతున్న ఈ యువకెరటం నిలకడగా రాణిస్తున్నాడు. ఈ లీగ్‌లో మెరుపు బ్యాటింగ్‌తో ఐపీఎల్ వేలానికి సిద్ధమేనని చాటుతున్నాడు తుషార్. 'నేను భారత మాజీ సారథి ధోనీకి వీరాభిమానిని. చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఫినిషర్‌గా అతడి ఆట అద్భుతం. మాథ్యూ హేడేన్ సీఎస్కేకు ఆడిన రోజుల్లో నెట్స్‌కు వెళ్లి చూసేవాడ్ని. ఫాస్ట్ బౌలర్లపై అతడు ఆధిపత్యం చెలాయించడం చూసి నేను అలానే చెలరేగాలని అనుకునే వాడిని. మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ గేమ్ కూడా చాలా నచ్చుతుంది' అంటున్న తుషార్ ఏదో ఒకరోజు ఐపీఎల్ ప్రదర్శనతో టీమిండియా జెర్సీ వేసుకోవాలని ఆరాటపడుతున్నాడు.క్రీజులో ఉంటే..నిండా పాతికేళ్లు కూడా లేని తుషార్ అమ్ములపొదిలో ఎన్నో షాట్లు ఉన్నాయి. కవర్ డ్రైవ్, అప్పర్ కట్, స్వీప్ షాట్లతో అలరించే ఈ విధ్వంసక ఈ లెఫ్ట్ హ్యాండర్ క్రీజులో ఉంటే చాలు బౌలర్లు హడలెత్తిపోతారు. మిస్టరీ స్పిన్నర్ వరుణ్, అశ్విన్‌లు సైతం అతడిని కట్టడి చేయలేక చేతులెత్తేశారు. మొత్తంగా 9 మ్యాచుల్లో 185.55 స్ట్రయిక్ రేటుతో 488 పరుగులు సాధించాడీ పవర్ హిట్టర్. జూలై 7న జరిగిన ఫైనల్లో అశ్విన్ సారథ్యంలోని దిండిగుల్ డ్రాగన్స్‌పై 77 రన్స్‌తో విజృంభించిన తుషార్ జట్టు టైటిల్ కలను నిజం చేశాడు. అంతేకాదు ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డును తన్నుకుపోయాడు.

# అమ్మాయిలు అదుర్స్

**ఆసీస్‌పై రెండో వన్డేలోనూ భారత్ గెలుపు**

**మరో మ్యాచ్ మిగిలుండగానే సిరీస్ కైవసం**

**బ్రిస్బేన్:** ఆస్ట్రేలియా పర్యటనలో భారత మహిళల జట్టు అదరగొట్టింది. టీ20 సిరీస్‌లో నిరాశపరిచిన రాధా యాదవ్ సారథ్యంలోని భారత 'ఏ' జట్టు.. వన్డేల్లో మాత్రం మరో మ్యాచ్ మిగిలుండగానే 2-0 ఆధిక్యంతో నిలిచి సిరీస్‌ను కైవసం చేసుకుంది. బ్రిస్బేన్ వేదికగా ఆస్ట్రేలియా 'ఏ'తో జరిగిన రెండో వన్డేలో భారత అమ్మాయిలు.. 2 వికెట్ల తేడాతో ఉత్కంఠ విజయాన్ని అందుకున్నారు. ఆసీస్ నిర్దేశించిన 266 పరుగుల ఛేదనను యువ భారత్.. 49.5 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి పూర్తిచేసింది. తొలి వన్డేలోనూ మెరిసిన ఓపెనర్ యస్తికా భాటియా (66) మరోసారి మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడగా రాధా యాదవ్ (60) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో కదం తొక్కింది. ఆఖర్లో తనూజా కన్వర్ (50) అర్ధ శతకంతో మెరవగా ప్రేమా రావత్ (32లి) అద్భుతంగా పోరాడి భారత్‌కు విజయాన్ని అందించారు. 193 పరుగులకే 7 కీలక వికెట్లు కోల్పోయిన దశలో.. తనూజా,



రావత్ జోడీ 8వ వికెట్‌కు 68 పరుగులు జోడించి గెలుపును ఖాయం చేసింది. అంతకుముందు మొదట బ్యాటింగ్ చేసిన ఆసీస్.. నిర్ణీత ఓవర్లలో 265/9 రన్స్ చేసింది. అలిస్సా హీలి (91) తృటిలో శతకం కోల్పోగా కిమ్ గార్త్ (41) రాణించింది. భారత బౌలర్లలో మిన్ను మణి (3/46), సైమా ఠాకూర్ (2/30) ఆతిథ్య జట్టు బ్యాటర్లను కట్టడిచేశారు.

# ఆసియాకప్ జట్టులో చోటుపై సందిగ్ధత

న్యూఢిల్లీ: వచ్చే నెలలో జరిగే ఆసియాకప్ టోర్నీలో హార్డ్‌హిట్టర్ రింకూసింగ్‌కు బెర్తు దక్కేది ఒకింత అనుమానంగా మారింది. యూఏఈ వేదికగా జరుగనున్న టోర్నీ కోసం ఈనెల 19న బీసీసీఐ..భారత జట్టును ప్రకటించనుంది. అజిత్ అగర్కార్ నేతృత్వంలోని జాతీయ సెలెక్షన్ కమిటీ జట్టులో ఎవరికి అవకాశమిస్తుందనేది ఆసక్తికరంగా ఉంది. ముఖ్యంగా టీమ్‌ఇండియా టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రాక దాదాపు ఖాయం కాగా, యశస్వి జైస్వాల్‌ను తీసుకునే దానిపై మరింత స్పష్టత రావాల్సి ఉంది. ప్రస్తుతమున్న ఫామ్‌ను దృష్టిలో పెట్టుకుని గిల్‌ను ఎంపిక చేస్తే..అప్పుడు జట్టులో మార్పులు చేయాల్సి రావచ్చు.టాపార్డర్‌లో ఇప్పటికే అభిషేక్‌శర్మ, సంజూ శాంసన్, తిలక్‌వర్మ, సూర్యకుమార్,



హార్దిక్‌పాండ్యా ఖాయం కాగా, స్పెషలిస్టు బ్యాటర్‌గా కొనసాగుతున్న రింకూసింగ్ బెర్తుపై నీలినీడలు కమ్ముకున్నాయి. 2024 ఐపీఎల్ సీజన్‌తో పోలిస్తే..గత సీజన్‌లో అంతగా ఆకట్టుకోలేకపోయిన రింకూను పక్కకు తప్పించే అవకాశాలు కనిపిస్తున్నాయి. వెస్టిండీస్‌లో జరిగిన 2024 టీ20 ప్రపంచకప్‌లోనూ రింకూ స్టాండ్‌బై ప్లేయర్‌గా కొనసాగాడు. ప్రస్తుతమున్న పరిస్థితుల్లో శ్రేయాస్ అయ్యర్ కూడా సూపర్‌ఫామ్‌లో ఉన్నాడు, కానీ అతన్ని ఏ స్థానంలో ఆడించాలనేది సమస్య అని మాజీ సెలెక్టర్ వాపోయాడు. మరోవైపు నితీశ్‌కుమార్‌రెడ్డి, శివమ్‌దూబే, జితేశ్‌శర్మ కూడా పరిస్థితులకు తగ్గట్లు ఆడే క్రికెటర్లని, వీరిని కూడా ఏ మాత్రం తక్కువ అంచనా వేయడానికి వీలులేదని అతను పేర్కొన్నాడు

# ఫాస్టాగ్ వార్షిక పాస్ తొలిరోజు 1.4 లక్షల మంది కొనుగోలు

స్వాతంత్ర్య దినోత్సవం నుంచి దేశంలో ఫాస్టాగ్ టోల్ చెల్లింపు విధానంలో పెనుమార్పులు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. తరచూ ప్రయాణించే వారికి మరింత సులభ, చౌక హైవే ప్రయాణాన్ని కల్పించేందుకు కొత్తగా ఫాస్టాగ్ వార్షిక పాసును నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్‌ఏఐ) అందుబాటులోకి తెచ్చింది. ప్రైవేట్ కార్లు, జీపులు, వ్యాన్ల కోసం ప్రవేశపెట్టిన రూ.3,000 వార్షిక హైవే టోల్ పాసు శుక్రవారం నుంచి అమల్లోకి వచ్చింది.దేశవ్యాప్తంగా ఉన్న జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలలోని సుమారు 1,150 టోల్ ప్లాజాల్లో వార్షిక పాస్ సౌకర్యాన్ని ఎన్‌హెచ్‌ఏఐ విజయవంతంగా అమలు చేసింది. తొలి రోజు సాయంత్రం 7 గంటల వరకు దాదాపు 1.4 లక్షల మంది వినియోగదారులు వార్షిక పాస్‌ను కొనుగోలు చేసి యాక్టివేట్ చేసుకున్నట్లు ఎన్‌హెచ్‌ఏఐ వెల్లడించింది. అదేవిధంగా టోల్ ప్లాజాల్లో దాదాపు 1.39 లక్షల లావాదేవీలు నమోదైనట్లు తెలిపింది. ఈ వార్షిక పాస్ తీసుకున్న వినియోగదారులు ఎస్ఎమ్ఎస్ ద్వారా జీరో టోల్ మెసేజ్ అందుకుంటున్నట్లు ఎన్‌హెచ్‌ఏఐ వివరించింది.ఎవరికి వర్తిస్తుంది?ప్రైవేట్ కార్లు, జీపులు, వ్యాన్లకు మాత్రమే ఈ వార్షిక ఫాస్టాగ్ పాస్ వర్తిస్తుంది. ఎన్‌హెచ్‌ఏఐ నిర్వహించే జాతీయ హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేలపైన టోల్ చార్జీలు చెల్లించేందుకు ఒకేసారి డబ్బు చెల్లించి ఫాస్టాగ్ వార్షిక పాసును తీసుకోవచ్చు. ఈ పథకం కింద వాహన యజమానులు ఒకేసారి




రూ. 3,000 చెల్లించాల్సి ఉంటుంది. ఏడాదిపాటు ఎన్‌హెచ్‌ఏఐ నిర్దేశించిన జాతీయ రహదారుల్లో 200 వరకు టోల్ ప్లాజాలను దాటవచ్చు. ఒకవేళ గరిష్ఠ పరిమితి (200 టోల్ క్రాసింగ్‌లు) ఏడాదిలోపలే ముగిసిపోతే ఆటోమేటిక్‌గా సాధారణ విధానంలోకి ఫాస్టాగ్ మారిపోయి డబ్బు చెల్లించి టోల్ దాటవలసి ఉంటుంది.పాసు ఎలా కొనాలి?వార్షిక ఫాస్టాగ్ పాసు టోల్ మెసేజ్ అందుకుంటున్నట్లు ఎన్‌హెచ్‌ఏఐ కొనేందుకు వాహనదారులు తమ వాహన నంబరు, ఫాస్టాగ్ ఐడీ ఉపయోగించి రాజ్‌మార్గ్ యాత్ర యాప్ లేదా ఎన్‌హెచ్‌ఏఐ/ఎంఓఆర్‌టీహెచ్ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అవ్వాలి. తమ ఫాస్టాగ్ యాక్టివ్‌గా, సక్రమంగా ఇన్‌స్టాల్ అయి ఉందో లేదో ధ్రువీకరించుకోవాలి. యూపీఐ, డెబిట్ లేదా క్రెడిట్ కార్డు లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో రూ. 3,000 చెల్లించాలి. ఆగస్టు 15న పాసు యాక్టివేట్ అవుతుంది. యూజర్లకు ఎస్ఎంఎస్ ద్వారా కన్ఫర్మేషన్ మెసేజ్ అందుతుంది. ఫాస్టాగ్ వార్షిక పాసు ఇతరులకు బదిలీ కాదు. రిజిస్టర్డ్ వాహనానికి మాత్రమే పనిచేస్తుంది. అంతేగాక ఈ పాస్‌ను ఒకసారి కొనుగోలు చేస్తే మళ్లీ డబ్బు వాపసు వచ్చే అవకాశం ఉండదు. పాసు ఆటోమేటిక్‌గా రెన్యూ కాదు. దాని గడువు తీరిన మళ్లీ కొనుగోలు చేయాల్సి ఉంటుంది.

# ఐపీవోకి ఆర్‌ఎస్‌బీ రిటైల్ రూ.1,500 కోట్ల నిధుల సేకరణలో సంస్థ

ఆర్‌ఎస్ బ్రదర్స్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ పేర్లతో రిటైల్ అవుట్‌లెట్లను నిర్వహిస్తున్న ఆర్‌ఎస్‌బీ రిటైల్ ఇండియా లిమిటెడ్..స్టాక్ మార్కెట్లోకి అడుగుపెట్టడానికి సిద్ధమవుతున్నది. ఇందుకు సంబంధించి మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి దరఖాస్తుచేసుకున్నది కూడా. ఈ ఐపీవో ద్వారా రూ.1,500 కోట్ల వరకు నిధులను సమీకరించాలని యోచిస్తున్నది. దీంట్లో తాజా ఈక్విటీలను జారీ చేయడంతో రూ.500 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో ప్రమోటర్లకు చెందిన 2.98 కోట్ల షేర్లను అమ్మకానికి పెట్టింది. ఇలా సేకరించిన నిధుల్లో రూ.275 కోట్లను రుణాల చెల్లింపుల కోసం, మరో రూ.118 కోట్లను నూతన స్టోర్లను ఏర్పాటు చేయడానికి వినియోగించనున్నది. ప్రస్తుతం సంస్థకు తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటకల్లో 22 నగరాల్లో 73 స్టోర్లను నిర్వహిస్తున్నది. సౌత్ ఇండియా షాపింగ్ మాల్, ఆర్‌ఎస్ బ్రదర్స్, కాంచీపురం నారాయణి సిల్క్స్, డీఏ రాయల్, వాల్యూ జోన్ హైపర్




మార్ట్ పేర్లతో అవుట్‌లెట్లను నిర్వహిస్తున్నది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.2,694 కోట్ల ఆదాయంపై రూ.104.4 కోట్ల నికర లాభాన్ని గడించింది. దేశీయ రిటైల్ రంగం అంచనాలకుమించి రాణిస్తున్నదని, గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను రూ.92.6 లక్షల కోట్లుగా నమోదైంది. దీంట్లో దుస్తులు, యాక్సెసరీస్ రూ.6.90 లక్షల కోట్లుగా ఉన్నది.

# జీఎస్టీ 2.0 సగానికి తగ్గనున్న స్లాబులు

వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) విధానాన్ని హేతుబద్ధీకరించనున్నారు. దీంతో ఇప్పుడున్న ట్యాక్స్ స్లాబులు సగానికి తగ్గిపోనున్నాయి. 2 పన్ను రేట్లనే ఉంచాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది మరి. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ.. ఆయా రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో కూడిన కమిటీకి ప్రతిపాదించింది. వచ్చే నెలలో జరిగే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో దీన్ని తేల్చనున్నట్టు సంబంధిత ఉన్నతాధికార వర్గాలు చెప్తున్నాయి. రకరకాల కేంద్ర, రాష్ట్ర స్థాయి పన్నులను కలిపి 2017 జూలై 1 నుంచి దేశంలో జీఎస్టీని అమల్లోకి తెచ్చిన సంగతి విదితమే.5-18 శాతం స్లాబులేజీఎస్టీలో ప్రస్తుతం 5, 12, 18, 28 శాతం పన్ను స్లాబులున్నాయి. మార్కెట్‌లోని దాదాపు అన్ని వస్తూత్పత్తులపై ఈ స్లాబుల ప్రకారమే పరోక్ష పన్నులు పడుతున్నాయి. అయితే ఈ ఏడాది దీపావళికల్లా కొత్త జీఎస్టీ విధానాన్ని తీసుకురావాలని మోదీ సర్కారు చూస్తున్నది. ఇందులో భాగంగానే పన్ను స్లాబులను కేవలం 5, 18 శాతాలకే పరిమితం చేయాలని నిర్ణయించారు. శుక్రవారం భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ మేరకు సంకేతాలిచ్చారు. కాగా, కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సారథ్యంలోని జీఎస్టీ కౌన్సిల్ జరిపే సమావేశంలో ఆమోదముద్ర పడితే 12 శాతం స్లాబులోని 99 శాతం వస్తూత్పత్తులు 5 శాతంలోకి, 28 శాతం స్లాబులోని 90 శాతం వస్తూత్పత్తులు 18 శాతంలోకి రానున్నాయి. మిగతా (పొగాకు, ఇతర లగ్జరీ వస్తూత్పత్తులు) వాటిపై గరిష్ఠంగా 40 శాతం జీఎస్టీ పడుతుంది. ఈ శ్రేణిలో కేవలం 5-7 వస్తూత్పత్తులే (పొగాకు, లగ్జరీ కార్లు, బైకులు మొదలైనవి) ఉన్నాయంటున్నారు. ఆన్‌లైన్ గేమింగ్‌పైనా గరిష్ఠ జీఎస్టీనే




పడుతుందని చెప్తున్నారు.ఇదీ సంగతి..ప్రస్తుతం జీఎస్టీలో కనీస పన్ను 5 శాతం స్లాబులో రోజువారీ నిత్యావసర వస్తూత్పత్తులున్నాయి. ఇక స్టాండర్డ్ గూడ్స్‌పై 12 శాతం, ఎలక్ట్రానిక్స్, ఆయా రకాల సేవలపై 18 శాతం, పొగాకు, ఇతర విలాసవంతమైన ఐటమ్స్‌పై గరిష్ఠంగా 28 శాతం పన్నులు పడుతున్నాయి. ఈ క్రమంలోనే అదనంగా పాన్ మసాలా, లగ్జరీ కార్లు తదితరాలపై జీఎస్టీ నష్టపరిహార సెస్సును కూడా విధిస్తున్నారు. జీఎస్టీ అమలుతో రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయానికి వాటిల్లుతున్న నష్టాలను భర్తీ చేయడానికే ఈ సెస్సు. అలాగే కొన్ని నిత్యావసరాలకు జీఎస్టీ మినహాయింపు ఉండగా.. ప్రత్యేకంగా వజ్రాలు, సానబెట్టిన రత్నాలు, బంగారంపై 0.25 శాతం నుంచి 3 శాతం వరకు జీఎస్టీ విధిస్తున్నారు.ప్రజలకు లాభమెంత ఇప్పుడున్న జీఎస్టీ స్లాబుల్లో 18 శాతం చాలా కీలకం. జీఎస్టీ వసూళ్లలో ఈ ఒక్క స్లాబు నుంచి వచ్చే ఆదాయం వాటానే 65 శాతంగా ఉన్నది మరి. జీఎస్టీ 2.0లో ఈ స్లాబును యథాతథంగానే ఉంచుతుండటం గమనార్హం. అంటే ప్రస్తుతం ఈ స్లాబులో ఉన్న వస్తూత్పత్తుల ద్వారా ప్రభుత్వ ఖజానాకు వస్తున్న ఆదాయానికి ఢోకా లేదన్నమాట. ఫలితంగా వాటి వినియోగదారులకు ఇకపైనా ఏమాత్రం ప్రయోజనం ఉండదు. ఇప్పుడు ఎంతకు కొంటున్నారో.. కొత్త జీఎస్టీ విధానంలోనూ వాటి కోసం అంతే చెల్లించాల్సి ఉంటుంది. దీంతో మోదీ సర్కారు గొప్పగా జనాలపై జీఎస్టీ భారాన్ని తగ్గించబోతున్నామని, దీపావళి కానుక అంటూ ఊదరగొడుతుండటం అంతా ఉత్తదే. మెజారిటీ వినియోగదారులకు జీఎస్టీ స్లాబుల తగ్గింపు వల్ల ఒనగూరుతున్నదేమీ లేదన్నది తేటతెల్లమైపోయింది. అలాగే ప్రస్తుతం పేద, మధ్య తరగతి వర్గాలు కొంటున్న 5 శాతం స్లాబులోని వస్తూత్పత్తులపై పన్ను భారం అలాగే ఉంటుంది.ఇక పొగాకు, ఆన్‌లైన్ గేమింగ్స్, లగ్జరీ బైకులు, కార్లు ఇతర వస్తూత్పత్తులపై గరిష్ఠంగా 40 శాతం జీఎస్టీ ఉండనే ఉంటున్నది. దీంతో కొత్త జీఎస్టీ విధానం వచ్చి పన్ను స్లాబులు తగ్గినా మొత్తం పన్ను భారం మాత్రం ఇప్పుడున్నట్టుగానే ఆయా కొనుగోలుదారులపై 88 శాతంగానే ఉంటుందన్న అంచనాలున్నాయి. దీంతో 12 శాతం, 28 శాతం స్లాబులను తీసేయడం వల్ల నష్టపోతున్న ఆదాయం అంతంత మాత్రమేనని పలువురు ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తుండటం గమనార్హం. నిజానికి జీఎస్టీ వసూళ్లలో ఇప్పుడు 12 శాతం స్లాబు ద్వారా 5 శాతం, 28 శాతం స్లాబు ద్వారా 11 శాతం ఆదాయమే వస్తున్నది. ఏదిఏమైనా కేంద్ర ప్రభుత్వ జీఎస్టీ స్లాబుల తగ్గింపు జిమ్మిక్కులకు ఈ లెక్కలన్నీ నిదర్శనం. అలాగే బంగారం, వజ్రాలు, ఇతర విలువైన రత్నాలపై జీఎస్టీ యథాతథంగానే ఉండనున్నది. దీంతో స్థూలంగా జీఎస్టీ స్లాబుల సవరణతో సగటు సాధారణ వినియోగదారునికి కేంద్రంలోని మోదీ సర్కారు చేకూర్చే లబ్ధి ఏమీ లేదని తేలిపోయింది. దీపావళి కానుక తుస్సే.

# యూపీఐ యూజర్లకు అలర్ట్

యూపీఐ యాప్స్‌లో కనిపించే 'మనీ రిక్వెస్ట్' ఆప్షన్ త్వరలో కనుమరుగుకానుంది. అక్టోబర్ 1 నుంచి ఈ ఫీచర్ యూపీఐలో అందుబాటులో ఉండదు.



ఈ ఫీచర్ ద్వారా ఎలాంటి లావాదేవీలను ప్రోసెస్ చేయొద్దని ఆర్బీఐ బ్యాంకులను ఇప్పటికే ఆదేశించింది. ఈ ఫీచర్ కారణంగా పలువురు సైబర్ మోసాల బారిన పడ్డ ఘటనలు వెలుగు చూడటంతో ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.ఏమిటీ ఫీచర్..వాస్తవానికి సదుద్దేశంతోనే సహోద్యోగులను డబ్బులు అడగాల్సిన సందర్భాల్లో మర్యాదగా ఓ చిన్న రిక్వెస్ట్‌ను ఈ ఫీచర్ ద్వారా పంపించొచ్చు. డబ్బులు ఇవ్వాలని అడగడం మొహమాటం అనుకుంటే ఈ ఫిచర్‌తో అవతలి వారికి సున్నితంగా డబ్బుల విషయాన్ని గుర్తు చేయొచ్చు.

# కూలీ' సినిమాకు రూ.20 కోట్ల రెమ్యూనరేషన్ క్లారిటీ ఇచ్చిన ఆమిర్ ఖాన్



సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన తాజా చిత్రం కూలీలో బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ అతిథి పాత్రలో మెరిసిన విషయం తెలిసిందే. ఈ మూవీలో దాహా అనే డాన్ పాత్రలో ఆమిర్ కనిపించాడు. అయితే ఈ సినిమా కోసం ఆమిర్ ఏకంగా రూ.20 కోట్లు తీసుకున్నాడంటూ పలు మీడియాలలో వార్తలు వైరల్ అయ్యాయి. తాజాగా ఈ వార్తలపై స్పందించాడు ఆమిర్. కూలీ సినిమాకు రూ. 20 కోట్ల రెమ్యూనరేషన్ తీసుకున్నారంటూ వార్తలు వస్తున్నాయి. ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదు. కూలీ సినిమా కోసం తాను ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని ఆమిర్ తెలిపారు. తలైవర్‌పై ఉన్న ప్రేమని డబ్బులతో వెలకట్టలేను. రజనీకాంత్ మరియు కూలీ టీమ్ పట్ల ఉన్న ప్రేమ, గౌరవం కారణంగానే తాను ఈ సినిమాలో ఎటువంటి రెమ్యూనరేషన్ తీసుకోకుండా నటించానని.. దర్శకుడు లోకేష్ కనగరాజ్ వచ్చి కథ చెప్పకుండానే తాను ఈ ప్రాజెక్టుకు అంగీకరించానని, ఇలా స్క్రిప్ట్ వినకుండా ఒక సినిమాకు ఓకే చెప్పడం తన కెరీర్‌లో ఇదే తొలిసారని ఆమిర్ అన్నారు. ఈ సినిమాలో నేను కేవలం అతిథి పాత్రలో మాత్రమే నటించాను. కానీ అసలైన హీరోలు రజనీకాంత్, నాగార్జుననే. వారిని చూసేందుకే ప్రేక్షకులు థియేటర్లకు ఆమిర్ చెప్పుకోచ్చాడ.

# త్వరలో నాకు జరిగిన అన్యాయాలని బహిర్గతం చేస్తా



తెలుగమ్మాయి అయిన ఉదయభాను సంచలన వ్యాఖ్యలతో హాట్ టాపిక్ అయింది. ఎప్పటికప్పుడు తన అభిప్రాయాలను స్పష్టంగా చెప్పే ఈ యాంకర్ ఇటీవల త్రిబాణధారి బార్బరిక్ సినిమాపై ప్రమోషన్స్ లో పాల్గొని ఇండస్ట్రీలో యాంకర్‌లకు ఎదురవుతున్న అసమానతలపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇటీవల "ఓ భామ అయ్యో రామ" ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మాట్లాడుతూ, ఇండస్ట్రీలో కొన్ని గ్రూపులు యాంకరింగ్‌ను సిండికేట్‌లా మార్చేశారని ఉదయభాను వ్యాఖ్యానించారు. అయితే ఆ వ్యాఖ్యలపై నానా రకాల విమర్శలు వచ్చాయి.కొందరు ఆమెకి అవకాశాలు లేక అలా అన్నారని, మరికొందరు వార్తలలో నిలవడం కోసం అలా మాట్లాడారని అభిప్రాయపడ్డారు. తాజాగా దానిపై క్లారిటీ ఇస్తూ.. "ఆ రోజు నేను జోక్‌గా అన్నా కూడా అది అబద్ధం కాదు. ఈ రంగంలో నాకు ఎదురైన అనుభవాలే నన్ను అలా మాట్లాడేలా చేశాయి. ఎన్నో సార్లు ఈవెంట్‌కు రెడీ అయ్యి వెళ్లాక, ఆ ఛాన్స్ వేరొకరికి వెళ్లిందని తెలిసి వెనక్కి వచ్చాను. కొన్ని ఛానల్స్ నన్ను అడిగి డేట్స్ తీసుకున్నారు, తర్వాత ఎలాంటి సమాచారం లేకుండానే ప్రాజెక్ట్ నుంచి తీసేశారు. తనపై "హైయెస్ట్ పెయిడ్ యాంకర్" అనే ట్యాగ్ వేసినప్పటికీ వాస్తవ పరిస్థితి వేరని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఇంటికొచ్చి చూస్తే, ఎన్ని చెక్కులు బౌన్స్ అయ్యాయో తెలుస్తుంది. ఇది షో ఆఫ్ కాదు, నిజం. తను ఎప్పుడూ సెలెక్టివ్ గా ఉన్నానని, చిన్న ఇంటర్వ్యూలు చేస్తే తనతో పాటు ఉన్న చిన్న యాంకర్ల భవిష్యత్తును దెబ్బతీయడం అవుతుందని, అందుకే అవి ఒప్పుకునే దానిని కాదని ఉదయ భాను పేర్కొంది. ఇండస్ట్రీలో తనపై జరిగిన అన్యాయాలన్నీ త్వరలో బహిరంగంగా చెబుతాను అని ఉదయభాను వెల్లడించారు. ఆ రోజు వచ్చినప్పుడు పెద్ద పెద్ద యుద్ధాలే జరుగుతాయి. కానీ నేను మాట్లాడేది ఎవరిని తక్కువ చేయడం కోసం కాదు. వచ్చే తరం కొద్దిపాటి అవగాహన కోసం. తన అభిప్రాయాల్లో ఉండే తాత్వికత (ఫిలాసఫీ) తన చదువుల్లో మాత్రమే కాకుండా, కెరీర్ నేర్పిన జీవిత పాఠాల వలన ఏర్పడిందని చెప్పారు. అందుకే ప్రస్తుతం ఒక పుస్తకాన్ని రాస్తున్నట్లు తెలిపారు.

# శ్రీకృష్ణ అవతార్ ఇన్ మహోబా



భగవాన్ శ్రీకృష్ణుని దివ్యత్వాన్నీ, ధీరత్వాన్నీ, ఆధ్యాత్మిక ప్రభావాన్నీ తెలియజేస్తూ రూపొందుతున్న పౌరాణిక దృశ్యకావ్యం 'శ్రీకృష్ణ అవతార్ ఇన్ మహోబా'. 11, 12వ శతాబ్దాల నాటి 'మహోబా' సాంస్కృతిక వైభవాన్ని కూడా ఈ కథలో చూపించనున్నారు. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం ముకుంద్ పాండే. అభయ్ చరణ్ ఫౌండేషన్ అండ్ శ్రీజీ ఎంటర్టైన్మెంట్స్ కలిసి ఈ మహాకావ్యాన్ని నిర్మిస్తున్నాయి.ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటనను తాజాగా విడుదల చేశారు. ఇస్కాన్ జితామిత్ర ప్రభుశ్రీ దివ్య ఆశీస్సులతో, ఒక పాన్ వరల్డ్ ప్రాజెక్ట్‌గా ఈ సినిమాను రూపొందించనున్నామని మేకర్స్ తెలియజేశారు. సాంస్కృతిక వారసత్వం, ఆధ్యాత్మికత మేళవింపుగా ఈ సినిమా ఉంటుందని, ఇందులో తొలిసారిగా శ్రీకృష్ణుడ్ని ఒక యుద్ధవీరుడిగా చూపించబోతున్నామని మేకర్స్ తెలిపారు. ఈ సినిమాకు సంబంధించిన నటీనటులు, సాంకేతిక బృంద వివరాలు త్వరలో తెలియరానున్నాయి. ఈ చిత్రానికి నిర్మాణ నిర్వాహణ: అనిల్ వ్యాస్.

# ఆడవాళ్లనే తప్పుగా చూస్తారు

పెండ్లి అయిన మగాళ్లనే తాను ఎప్పుడు టార్గెట్ చేస్తానని వస్తున్న విమర్శలపై తాజాగా స్పందించింది బాలీవుడ్ నటి, ఎంపీ కంగనా రనౌత్. ఏదైనా సాధించాలనే పట్టుదల ఉండి సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలనే మహిళల మీదనే ఇలాంటి కామెంట్లు వస్తాయని తెలిపింది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గోన్న కంగనా తన పర్సనల్లైఫ్‌తో పాటు ఇప్పుడున్న డేటింగ్ పోకడల గురించి తన అభిప్రాయాలను వెల్లడించింది.అమ్మాయిలు వయసులో ఉండి ఏదైనా సాధించాలనే పట్టుదలతో ఉన్నప్పుడు ఒక పెళ్లి అయ్యి పిల్లలు ఉన్న వ్యక్తి మీతో సంబంధం పెట్టుకోవాలని ప్రయత్నిస్తే అది మగవాడి తప్పు కాదు. మీరు పెళ్ళి అయిన వాళ్ళతో సంబంధం పెట్టుకోవడం మీ తప్పు అని జనాలు ఎప్పుడూ మహిళను తప్పుగా చూస్తారు. ఇలాంటి సందర్భాల్లో అమ్మాయి తప్పు చేసినట్లే, మగవాడి తప్పు చేశాడు అని ఎవరు అనుకోరంటూ కంగనా అభిప్రాయపడింది. అలాగే డేటింగ్ యాప్స్ వాడకం గురించి కంగనా మాట్లాడుతూ.. ఇవి సమాజంలో మురికి కాలువ లాంటివని.. ఆత్మవిశ్వాసం లేనివారు, ఎవరో ఒకరి గుర్తింపు కోసం చూసేవాళ్లు మాత్రమే ఇలాంటివి వాడుతారని కంగాన చెప్పుకోచ్చింది. పెద్దలు కుదిర్చిన వివాహం ద్వారా అయిన లేదా చదువుకున్న టైంలో అయిన అమ్మాయిలు తమ పార్ట్‌నర్‌లను వెతుక్కోవాలని కంగనా సూచించింది. అలాగే లివ్-ఇన్ రిలేషన్‌లు అమ్మాయిలకు సురక్షితం కాదని కంగనా చెప్పుకోచ్చింది. ఇలాంటి రిలేషన్‌లో అమ్మాయిలకు గర్భం వస్తే కుటుంబం నుంచి సరైన తోడు ఉండదని చెప్పుకోచ్చింది.



## పవన్ కళ్యాణ్ బర్త్‌డేకి స్పెషల్ సర్‌ప్రైజ్ ప్లాన్

# ఆ రోజు రచ్చ మాములుగా ఉండదు

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తున్న ఓజీ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన "హంగ్రీ చీతా" గ్లింప్స్, మాస్ లిరికల్ సాంగ్‌తో సినిమాపై క్రేజ్ మరింత పెరిగింది. పవన్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచేలా ఈ సినిమా రూపొందుతోందని టాక్. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ పుట్టినరోజు సెప్టెంబర్ 2న, అభిమానులకు ప్రత్యేక ట్రీట్ ఇవ్వాలని చిత్ర యూనిట్ ప్లాన్ చేస్తోంది. సుజీత్ దర్శకత్వంలో రూపొందుతున్న నుంచి స్టైలిష్ యాక్షన్‌తో కూడిన వీడియో సాంగ్ రిలీజ్ చేయాలని మేకర్స్ సిద్ధమవుతున్నారు. గతేడాది బర్త్‌డే సందర్భంగా వచ్చిన "హంగ్రీ చీతా" గ్లింప్స్ ఎంతగా హైప్ క్రియేట్ చేసిందో తెలిసిందే. ఈసారి దానికి మించిన విజువల్స్‌తో, తమన్ కంపోజ్ చేసిన మాస్ మ్యూజిక్‌తో పవన్ బర్త్‌డే స్పెషల్‌ను గ్రాండ్‌గా సెలబ్రేట్ చేయాలనే ఉద్దేశంతో టీమ్ ముందుకు వెళుతుంది. ఈ వీడియో సాంగ్‌లో పవన్ కల్యాణ్ స్టైలిష్ లుక్, పవర్‌ఫుల్ యాక్షన్ సీన్‌లు, కొన్ని క్రేజీ గ్లింప్స్‌తోపాటు సినిమా కథపై ఓ మిస్టరీ టచ్ కూడా ఇవ్వనుందని తెలుస్తోంది. ఫ్యాన్స్‌కి ఇది ఓ డబుల్ ట్రీట్ అవుతుందని ఇప్పటికే సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఇక మూవీ షూటింగ్ కూడా తుదిదశకు చేరిందని సమాచారంమరో రెండు మూడు రోజుల షూటింగ్‌తో యూనిట్ గుమ్మడికాయ కొట్టనుందని తెలుస్తుంది. బర్త్‌డే రోజున వీడియో సాంగ్‌తో పాటు, సినిమా రిలీజ్‌కు సంబంధించి ఓ కీలకమైన అప్డేట్ కూడా రానున్నట్లు గాసిప్స్ వినిపిస్తున్నాయి. అంతేకాదు,తో పాటు పవన్ మరో క్రేజీ ప్రాజెక్ట్ అయిన ఉస్తాద్ భగత్ సింగ్ నుంచి కూడా బర్త్‌డే స్పెషల్‌గా టీజర్ లేదా పోస్టర్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇలా రెండు సినిమాల నుండి వస్తున్న బర్త్‌డే ట్రీట్స్‌తో పవన్ ఫ్యాన్స్‌కి ఈసారి ఫెస్టివల్ ఫీల్ రావొచ్చని అంటున్నారు.



# జగపతి బాబుకి ఆ పాత్ర ఇస్తే మా స్నేహమే పోతుందని చెప్పాను

అక్కినేని నాగార్జున ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెల్సిందే. ఈ సినిమా మిక్స్ టాక్ ను అందుకుంటుంది. ఇక ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా నాగార్జున.. జయమ్ము నిశ్చయమ్మురా టాక్ షోకు వెళ్లిన విషయం తెల్సిందే. సీనియర్ నటుడు జగపతి బాబు హోస్ట్ గా మారి ఈ టాక్ షోను నిర్వహిస్తున్నాడు. మొదటి ఎపిసోడ్ కు గెస్ట్ గా నాగార్జున అటెండ్ అయ్యాడు. ఈ షోలో నాగార్జున తన మనోగతాన్ని మొత్తం బయటపెట్టాడు.ఇక ఈ షోలో అక్కినేని నాగార్జున ఎథిక్స్ గురించి, అతని గొప్పతనం గురించి చెప్పుకొచ్చాడు. స్టార్ హీరోల సినిమాల్లో చిన్న చిన్న పాత్రలకు కూడా సీనియర్ హీరోలను తీసుకుంటున్నారు. ప్రాధాన్యత లేకపోయినా కూడా పెద్ద పెద్ద బ్యానర్స్ అడగడంతో కాదనలేక సీనియర్ హీరోలు ఓకే అంటున్నారు. అందులో జగపతి బాబు కూడా ఉన్నాడు. అఖిల్ అక్కినేని హీరోగా నటిస్తున్న లెనిన్ సినిమాలో ఒక చిన్న పాత్రకు జగపతి బాబును అనుకున్నారట. అయితే ఆ విషయం విన్న నాగార్జున వెంటనే రియాక్ట్ అయ్యి వద్దు.. జగపతి బాబును ఆ పాత్రకు తీసుకోవద్దు అని చెప్పాడట.చిన్న పాత్రకు జగపతి బాబును తీసుకుంటారా.. మేము కలిసేదే అప్పుడప్పుడు. అలాంటిది ఇలాంటి పాత్రలు ఇస్తే మా స్నేహమే పోతుంది అని చెప్పిన్నట్లు నాగ్ చెప్పుకొచ్చాడు. ఆ విషయం తెలిసి జగపతి బాబు.. నాగార్జున అలా చేయడం నాకు చాలా ఆనందంగా అనిపించింది. అందుకే నాగ్ అంటే నాకు చాలా ఇష్టం. ఆయన ఎథిక్స్ అంటే గౌరవం అని చెప్పుకొచ్చాడు. దానికి నాగ్.. సినిమాలు, పాత్రలు కంటే ఫ్రెండ్షిప్ ముఖ్యం కదా అని తెలిపాడు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి.



Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567